AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 233 | శుక్రవారం 26, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర

- అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారు
- వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే..
- బీజేపీకి ఓటు వేస్తే హక్కును కాలరాసుకున్నట్టే
- జిఎస్టీతో ప్రజలపై మోయలేని భారం
- బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్
- గాంధీభవన్‌లో ఆవిష్కరించిన సిఎం రేవంత్ రెడ్డి

రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని పిసిసి చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారని అన్నారు. పదేండ్ల బీజేపీ పాలనపై గాంధీభవన్‌లో ప్రజాచార్జ్ షీట్‌ను రేవంత్ రెడ్డి విడుదల చేశారు. బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్‌ని కాంగ్రెస్ ఆవిష్కరించింది. పదేళ్ల మోసం- వందేళ్ల విధ్వంసం అంటూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

వార్త 2లో



# పదేళ్ల బిజెపి పాలనలో భ్రష్టుపట్టిన దేశం

- అన్ని రంగాల్లో పాలనా వైఫల్యం
- బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై దాడులు
- రూపాయి విలువ దారుణంగా పడిపోయినా చర్యల్లేవు
- నినాదాలతో హోరెత్తించడం తప్ప జరిగింది శూన్యం
- సూర్యాపేట సభలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్


వార్త 2లో



## ఆ ప్రాజెక్టు కోసం కేసీఆర్‌ని విచారిస్తాం..

### జస్టిస్ చంద్ర ఘోష్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : కాళేశ్వరం బ్యారేజీల అవకతవకలు, మేడిగడ్డ బ్యారేజ్ కుంగడం తదితర విషయాలపై విచారించడానికి జస్టిస్ చంద్ర గోష్ కమిషన్‌ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన విషయం తెలిసిందే. నేటి(గురువారం) నుంచి జస్టిస్ చంద్ర ఘోష్ విచారణను ప్రారంభించారు. ఈ విచారణలో పలు కీలక అంశాలను దృష్టిలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా మీడియాతో జస్టిస్ చంద్ర ఘోష్ చిట్‌చాట్ చేశారు. మీడియాతో పలు కీలక విషయాలను పంచుకున్నారు. అవసరం అయితే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పిలిచి కాళేశ్వరం ప్రాజెక్టుపై తమకు కావాల్సిన సమాచారాన్ని సేకరిస్తామని అన్నారు.



## మరోమారు ప్రధానిగా మోడీ రావాలి

- తెలంగాణలో 12 సీట్లు గెలవాల్సిందే
- అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్
- రఘునందన్‌కు మద్దతుగా సిద్దిపేట సభలో అమిత్ షా

వార్త 2లో




## పట్టభద్ర ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

వార్త 2లో



## బాండ్ పేపర్‌కు ఇజ్జత్ ఉండే..

కాంగ్రెసోళ్లు అది కూడా తీసేశారు
మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

బాండు పేపర్‌కు జర ఇజ్జత్, విలువ ఉండే.. కాంగ్రెసోళ్లు ఆరు గ్యారెంటీలు బాండ్ పేపర్ మీద రాసిచ్చిన తర్వాత దాని ఇజ్జత్ కూడా పోయింది. పరువు తీశారు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

వార్త 2లో

## మధుయాష్కీ గౌడ్‌ను పరామర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి : టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్‌ను సీఎం రేవంత్ రెడ్డి గురువారం పరామర్శించారు. హయత్‌నగర్‌లోని మధుయాష్కీ ఇంటికి చేరుకున్న సీఎం అనసూయమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాగా, మధుయాష్కీ తల్లి అనసూయమ్మ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఇటీవల ఆమె కన్నుమూశారు.

## 400 సీట్లలో ఒకటి గెలిచాం ఇంకా 399 గెలవాల్సి ఉంది

### బండి సంజయ్ నామినేషన్‌లో గుజరాత్ సిఎం



వార్త 2లో

వివరాలు 2లో..



## నిబంధనలు ఉల్లంఘించిన కాంగ్రెస్, బిజెపి ఇరు పార్టీల అధ్యక్షులకు ఇసి నోటీసులు



వార్త 2లో

## తెలంగాణలో ముగిసిన నామినేషన్ల పర్వం

- చివరిరోజు వెల్లువెత్తిన నామినేషన్లు
- బండి, వెంకట్రామిరెడ్డి, మాధవిలత, ధర్మపురి, బాబు మోహన్‌లు నామినేషన్లు
- మల్కాజిగిరిలో ఏకంగా 101 నామినేషన్లు
- తెలంగాణలో ఇప్పటి వరకూ 572 నామినేషన్లు

## పట్టభద్ర ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

### షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం గురువారం విడుదల చేసింది. ఈ ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ మే 2వ తేదీన జారీ కానుంది. మే 2 నుంచి 9వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 10వ తేదీన నామినేషన్లను పరిశీలించను న్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ మే 13. ఈ ఉప ఎన్నికకు మే 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. వరంగల్ - ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఈ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

## బాండ్ పేపర్‌కు ఇజ్జత్ ఉండే..

### కాంగ్రెసోళ్లు అది కూడా తీసేశారు

### మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**మెదక్, అక్షిత ప్రతినిధి :**

బాండు పేపర్‌కు జర ఇజ్జత్, విలువ ఉండే.. కాంగ్రెసోళ్లు ఆరు గ్యారెంటీలు బాండ్ పేపర్ మీద రాసిచ్చిన తర్వాత దాని ఇజ్జత్ కూడా పోయింది. పరువు తీశారు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ రోడ్ షోలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి మొదట ఆరు గ్యారెంటీలు అమలు చేయ్. మెదక్ అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు రేవంత్‌కు లేదు. హల్దీ వాగుపై చెక్ డ్యాంలు కట్టినందుకే మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో ఒక్క ఎకర కూడా ఎండలేదు. పంటలు పండాయి. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు మూడు మెడికల్ కాలేజీలు కేసీఆర్ మంజూరు చేశారు. రూ. 100 కోట్లు ఖర్చు పెట్టి మెదక్‌కు రైల్వే లైన్ తెచ్చిండు. కలెక్టరేట్ నుంచి రాందాస్ చౌరస్తా వరకు నాలుగు లేన్ల దారి వేసింది కేసీఆర్. నువ్వు ఏం చేశావ్.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని బాండ్ పేపర్లు రాసిచ్చావు. బాండ్ పేపర్‌కు జర ఇజ్జత్, విలువ ఉండే. కాంగ్రెసోళ బాండ్ పేపర్ మీద రాసిచ్చిన తర్వాత దాని ఇజ్జత్ కూడా పోయింది. పరువు తీశారు. బాండ్ పేపర్ రాజకీయాలు నడవవు అని కొత్త డ్రామా మొదలు పెట్టిండు. ఎక్కడ పోతే అక్కడ ఆ దేవుడిపై ఒట్టు వేయడం ప్రారంభించాడు. చివరకు దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారు. నువ్వు దేవుడి మీద ఒట్టు, నీ మీద నీవు ఒట్టు పెట్టుకున్న తెలంగాణ ప్రజలు నమ్మరు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బీజేపీ అభ్యర్థి మాట నమ్మడమంటే నీళ్లు లేని బావిలో దూకినట్టే. ఎందుకంటే దుబ్బాకలో ఆడిన అబద్దాలే మళ్లీ ఆడుతున్నాడు. నయా నాటకాలు ఆడుతున్నాడు. రైతులకు, దళితులకు, బీసీలకు మేలు చేయలేదు. అన్ని ధరలు పెంచారు. ధరలు పెంచిన బీజేపీకి ఎందుకు ఓటేయాలి. మతాన్ని పెట్టుకుని రాజకీయం చేస్తుంది బీజేపీ. పేదల గురించి ఆలోచించడం లేదు. బీఆర్ఎస్ గెలుపు ఆరు గ్యారెంటీల అమలకు మలుపు అయితది. మనం గెలిస్తేనే కాంగ్రెస్ మెడలు వంచి ఆరు గ్యారెంటీలను అమలు చేయిస్తాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## 400 సీట్లలో ఒకటి గెలిచాం

### ఇంకా 399 గెలవాల్సి ఉంది

### బండి సంజయ్ నామినేషన్‌లో గుజరాత్ సిఎం



**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. వీరంతా వెంటరాగా రిటర్నింగ్ అధికారికి బండి సంజయ్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు బండి సంజయ్ నామినేషన్ తర్వాత కరీంనగర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బీజేపీ నేతలు విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కులేదని విమర్శించారు.లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే గుజరాత్‌లో బీజేపీ ఖాతా తెరిచిందని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రబాయి పటేల్ తెలిపారు. సూరత్ లోక్‌సభ స్థానాన్ని బీజేపీ ఏకగ్రీవంగా గెలుచుకుందన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో 400 సీట్లలో విజయం సాధిస్తామన్న ఆయన, ఇంకా 399 సీట్లలో మనం గెలిపించాలని పిలుపునిచ్చారు. మోదీజీ మూడోసారి ప్రధానమంత్రి కానున్నారని స్పష్టం చేశారు. మోదీని ఆశీర్వదించండి.. తెలంగాణ సంక్షేమాన్ని మోదీ చూసుకుంటారన్నారు భూపేంద్రబాయి. నరేంద్ర మోదీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవాన్ని పెంచారు. రష్యా-ఉక్రెయిన్ యుద్దాన్ని ఆపి, భారత విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోదీకే దక్కిందన్నారు. మా కెప్టెన్ మోదీ..కాంగ్రెస్ కెప్టెన్ ఎవరని ప్రశ్నించారు బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్. తానూ లోకల్, బీఆర్ఎస్ అభ్యర్థి నాన్‌లోకల్, కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా గుర్తుపట్టలేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. తనను ఓడగొట్టడానికి ఆ రెండు పార్టీలు ఏకమయ్యాయని మండిపడ్డారు. 12వేల కోట్ల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన తనకే ప్రజల మద్దతు ఉందన్నారు బండి సంజయ్. దేశం మొత్తం ప్రధాని నరేంద్ర మోదీ వైపు చూస్తోందన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి. మరోసారి బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ కోసం అన్ని వర్గాల ప్రజలు మే 13న ఓటు వేయా లని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు.



# మరోమారు ప్రధానిగా మోడీ రావాలి

### తెలంగాణలో 12 సీట్లు గెలవాల్సిందే

### అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్

### రఘునందన్‌కు మద్దతుగా సిద్దిపేట సభలో అమిత్ షా

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు మరో పక్షం రోజుల సమయమే ఉండడంతో బీజేపీ అగ్ర నాయకత్వం తెలంగాణపై దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ బహిరంగ సభలు, రోడ్డు షోలు, వీధి సమావేశాలు, ఇంటింటి ప్రచారం ఉధృతం చేసింది. ఆయా సభలు, రోడ్డు షోల్లో పాల్గొనేందుకు బీజేపీ అగ్ర నాయకత్వం తరలివస్తోంది. మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా సిద్దిపేట లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మరోసారి నరేంద్ర మోదీని ప్రధానిని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. 400కు పైగా స్థానాల్లో భాజపాని గెలిపించాలని కోరారు. తెలంగాణలో కనీసం 12 సీట్లు గెలవాలని, మెదక్ భాజపా అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన 'భాజపా విశాల జన సభ'లో ప్రసంగించిన ఆయన తెలంగాణలో కనీసం 12 స్థానాల్లో భాజపాను గెలిపించాలని ఓటర్లను కోరారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి మోదీ కృషి చేశారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేయాలన్న పట్టుదలతో ముందుకెళ్తున్నారు. మోదీని మూడోసారి ప్రధానిని చేస్తే అవినీతి అంతానికి కృషి చేస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాల్సి ఉంది. మజ్లిస్‌కు భయపడటం వల్లే భారాస, కాంగ్రెస్ నిర్వహించడం లేదు. భాజపా అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కచ్చితంగా నిర్వహిస్తాం అని అమిత్‌షా అన్నారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేసేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏకతాటిపై నడుస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతిలో మునిగిపోయాయి. కాంగ్రెస్ నేతలు తెలంగాణను ఢిల్లీ ఏటీఎంగా మార్చారని అమిత్‌షా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో ప్రధాని మోదీ మూడు రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 30న ప్రధాని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఆందోల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం, శేరిలింగంపల్లి పరిధిలోని ఐటీ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. మే3న వరంగల్ పార్లమెంటు పరిధిలో నిర్వహించే బహిరంగ సభలో మోదీ పాల్గొంటారు. అలాగే, నల్లగొండ, భువనగిరి నియోజకవర్గాల కోసం సంయుక్తంగా నిర్వహించే మరో సభకూ హాజరవుతారు. 4న నారాయణపేట, వికారాబాద్‌లో నిర్వహించే ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు.

# పదేళ్ల బిజెపి పాలనలో భ్రష్టుపట్టిన దేశం

### అన్ని రంగాల్లో పాలనా వైఫల్యం

### బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై దాడులు

### రూపాయి విలువ దారుణంగా పడిపోయినా చర్యల్లేవు

### నినాదాలతో హోరెత్తించడం

### తప్ప జరిగింది శూన్యం

### సూర్యాపేట సభలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

పదేండ్ల బీజేపీ పాలనలో ఏ వర్గానికి అయినా న్యాయం జరిగిందా అంటే లేదనే చెప్పాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడ చూసినా మహిళలపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దళిత, పేద మహిళలపై దాడులే జరుగుతున్నాయని అన్నారు. దేశ చరిత్రలో ఏనాడు కూడా పడిపోని విధంగా రూపాయి విలువ రూ.83కి పడిపోయిందని తెలిపారు. అంతర్జాతీయంగా ఇదీ భారతదేశ గౌరవం.. ఇది బీజేపీ పరిపాలన ఫలితమని అన్నారు.సూర్యాపేట రోడ్ షోలో కేసీఆర్ మాట్లాడుతూ.. మేక్ ఇన్ ఇండియా, సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్ వంటి పెద్ద పెద్ద నినాదాలు ఇచ్చారు.. వాటి వల్ల ఏమైనా లాభం జరిగిందా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా 18 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. వాటిని భర్తీ చేయడానికి మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. భేటీ బచావో ? బేటీ పడావో అని నినాదమిచ్చారు.. మరి ఒక్క బేటీని అయినా బచాయించారా? ఒక్క బేటీ అయినా పడాయించారా? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఒక పార్టీ ఏమో దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుద్ది.. ఇంకో పార్టీ ఏమో ఏ ఊరికి వెళ్తే ఆ ఊరి దేవుడి మీద ఒట్లు పెట్టుకుంటుందని కేసీఆర్ విమర్శించారు. ఒకడేమో ఓట్లు.. ఒకడేమో ఒట్లు ఇదే రాష్ట్రంలో జరుగుతుందని విమర్శించారు. అద్భుతమైన యాదాద్రి దేవాలయాన్ని నిర్మించుకున్నాం.. కానీ ఏనాడైనా దాన్ని ఓట్ల కోసం వాడుకున్నామా? అని ప్రశ్నించారు. ఒకడొచ్చి బీజేపీకి బీఆర్ఎస్ బీటీమ్ అని కొంతమంది అంటున్నారని.. కానీ భువనగిరిలో ఏం జరిగిందని గుర్తుచేశారు. ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్ అయిపోయి.. బీఆర్ఎస్ చైర్మన్‌ను దించేశారని అప్పుడు కాంగ్రెస్ నుంచి చైర్మన్, బీజేపీ నుంచి వైస్ చైర్మన్ అయ్యారని చెప్పారు. మరి ఎవరికి ఎవరు బీటీమ్ అని ప్రశ్నించారు. ఇవాళ మోదీ ప్రభుత్వ హయాంలో రూపాయి విలువ పడిపోయింది.. మహిళలకు రక్షణ లేదు.. పేదరికం, నిరుద్యోగం పెరిగిపోతుంది.. ఇలా అనేక సమస్యలు ఉంటే, అదేమీ లేదన్నట్టుగా.. అక్షింతలు కలపాలి, తీర్థం పుచ్చుకోవాలి, ప్రసాదం తినాలి, ఊరేగింపులు తీయాలి అన్నట్టుగా బీజేపీ తీరు ఉందని విమర్శించారు. ఈ అక్షింతలు, ఈ పులిహోర, ఈ తీర్థాలు, కాషాయ జెండాల ఊరేగింపులు మన కడుపు నింపుతుందా? అని ప్రశ్నించారు. మన పొలాలకు నీళ్లను తీసుకొస్తుందా అని నిలదీశారు. ప్రతి బోర్‌కు మీటర్ పెట్టాలని.. లేదంటే నిన్ను పడగొడతా, నీ ఎమ్మెల్యేలను కొంటా అన్నట్టుగా మోదీ ప్రభుత్వం వ్యవహరించిందని కేసీఆర్ గుర్తు చేశారు. నా తలకాయ తెగిబడ్డాసరే రాష్ట్ర ప్రజలకు కరెంటు కావాలి? మీటర్ పెట్టనని స్పష్టం చేశానని చెప్పారు. 'ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే ఏమంటారు.. మేం రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని చెప్పినా కూడా మాకే ఓటేసింద్రు.. అందుకే తెల్లారి నుంచే మీటర్లు పెడతారు' అని కేసీఆర్ అన్నారు. అందుకే రైతులు ఆలోచించు కోవాలని సూచించారు. మోదీ వచ్చి రాగానే ఏడు మండలాలను తీసుకెళ్లి ఏపీకి ఇచ్చేశారని కేసీఆర్ తెలిపారు. 400 మెగావాట్ల సీలేరు ప్రాజెక్టును తీసుకెళ్లి ఆంధ్రాకు అప్పజెప్పారని మండిపడ్డారు. మోదీ లేకుండా, బీజేపీ లేకుండా ఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న తెలంగాణకు బ్రహ్మాండంగా లాభం జరిగేదని అన్నారు. తెలంగాణ భారీగా నష్టపడ్డదే బీజేపీ కేంద్ర ప్రభుత్వం వల్ల అని వ్యాఖ్యానించారు. మళ్లీ సిగ్గులేకుండా ఓట్లు ఎలా అడుగుతున్నారని ప్రశ్నించారు. ఆనాడు తప్పిపోయి ఓటేస్తే నలుగురు ఎంపీలుగా గెలిచారు. వీళ్లు ఒక్క రూపాయి పనైనా చేశారా? ఇప్పుడు గెలిపిస్తే ఏం చేస్తారని విమర్శించారు. 'మా వయసు మీరిపోతుంది.. ఈ తెలంగాణ మీది.. భవిష్యత్తు మీది.. ఈ రాష్టాన్ని ముందుకు నడిపేది మీరు.. పార్లమెంటులో ఏం జరుగుతుంది? ఎవరు గెలిస్తే మనకు మేలు జరుగుతుందనేది యువకులు ఆలోచించాలని' చెప్పారు.

## నిబంధనలు ఉల్లంఘించిన కాంగ్రెస్, బిజెపి

### ఇరు పార్టీల అధ్యక్షులకు ఇసి నోటీసులు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికల్లో పోటాపోటీగా ప్రచారం చేస్తున్న పార్టీలు ఒకడుగు ముందుకేసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని ఉల్లంఘిస్తున్నాయి. ఎంసీసీని ఉల్లంఘించినందుకుగానూ ఈసీ దేశంలోని రెండు ప్రధాన జాతీయ పార్టీలకు షాక్ ఇచ్చింది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని అతిక్రమించినందుకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఈసీ గురువారం నోటీసులు జారీ చేసింది.ఆయా పార్టీల నేతలు చేసిన వ్యాఖ్యలపై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏప్రిల్ 29 ఉదయం 11 గంటలలోపు వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అయితే ఈసీ నోటీసులో నిబంధనలు అతిక్రమించిన నేతల పేర్లను పేర్కొనకపోవడం గమనార్హం. 'సాధారణంగా పార్టీలు తమ అభ్యర్థులపట్ల బాధ్యత కలిగి ఉండాలి. వారి ఆదేశాలు లేకుండా ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దు. కానీ పార్టీల అధినేతలే ఈ కామెంట్లు చేస్తున్నారు. ఉన్నత స్థాయిలో ఉన్నవారి ప్రసంగాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఈసీ నిబంధనలు అతిక్రమించినందుకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత నడ్డా, ఖర్గేలపై ఉంది. తమ అభ్యర్థులు, ముఖ్యంగా స్టార్ క్యాంపేనర్ల ప్రవర్తనకు రాజకీయ పార్టీలు ప్రాథమిక బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తుల ప్రచార ప్రసంగాలు మరింత తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటాయని తెలిపింది' అని ఈసీ తన నోటీసులో పేర్కొంది.మతం, కులం, వర్గం, భాష ప్రాతిపదికన విద్వేషం, విభజన సృష్టిస్తున్నారని బీజేపీ, కాంగ్రెస్‌లు ఈ మధ్యే పరస్పరం ఆరోపించుకున్నాయి. ఇటీవల, రాజస్థాన్‌లోని ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, చొరబాటుదారులకు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి దేశ సంపదను పంచవచ్చని అన్నారు. ఈ వ్యాఖ్యలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. ప్రధాని హిందువులు, ముస్లింలను విభజించాలని చూస్తోందని ఆరోపించింది. ఈసీ ప్రధాని వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కోరింది. మరోవైపు రాహుల్ గాంధీ తన ర్యాలీలలో అనుచిత భాష ఉపయోగించారని బీజేపీ ఎన్నికల కమిషన్‌కి ఫిర్యాదు చేసింది. రాహుల్ గాంధీ తమిళనాడులో భాషా ప్రాతిపదికన ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించారని బీజేపీ ఆరోపించింది. దీంతో అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలకు ఈసీ నోటీసులు పంపింది. నోటీసుపై ఇరుపార్టీలు ఇంకా స్పందించలేదు. 2024 లోక్‌సభ ఎన్నికల తొలి దశ పోలింగ్ ఏప్రిల్ 19న ప్రారంభమైంది. జూన్ 1 వరకు 44 రోజుల పాటు ఓటింగ్ ఏడు దశల్లో జరుగుతుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## తెలంగాణలో ముగిసిన నామినేషన్ల పర్వం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణాలో నామినేషన్ల పర్వం నేటితో ముగిసింది.. చివరి రోజైన నేడు నామినేషన్లు వెల్లువెత్తాయి.. ఆయా నియోకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు నామినేషన్ వేసే అభ్యర్థులతో కిటకిట లాడాయి.. ఇక తెలంగాణలో నేడు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కరీంనగర్ స్థానానికి, మెదక్ బిఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, హదరాబాద్ స్థానంలో బిజెపి అభ్యర్థి మాధవీ లత, నిజమాబాద్ బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్, వరంగల్ లో స్వతంత్ర అభ్యర్థిగా బాబు మోహన్ తో తో పాటు పలు నియోజకవర్గాలలో భారీ సంఖ్యలో నామినేషన్లు వేశారు. మల్కాజిగిరి లోక్ సభ స్థానానికి అత్యధిక సంఖ్యలో 101 నామినేషన్లు దాఖలు కాగా, మహబూబాబాద్ స్థానంలో అత్యల్పంగా 31 నామినేషన్ లు వేశారు. లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసే నాటికి సుమారు 572 మంది అభ్యర్థులు పత్రాలు దాఖలు చేశారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికకు 38 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

## పరీక్షల్లో ఫెయిల్ అయ్యామనే మనస్తాపం

### ఒక్కరోజులోనే ఆరుగురు ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య

### ఫెయిలవుతాననే భయంతో మరో విద్యార్థిని ఆత్మహత్య

### తెలంగాణలో పలు చోట్ల విషాద ఘటనలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు బుధవారం విడుదలైన సంగతి తెలిసిందే. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామనే మనస్తాపంతో కేవలం ఒక్కరోజులోనే ఆరుగురు ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మరొక విద్యార్థిని ఫెయిలవుతాననే భయంతో ఇంకొక విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో విద్యార్థుల కుటుంబాల్లో అంతులేని విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూర్‌కు చెందిన సాయితేజ గౌడ్ (17) అనే విద్యార్థి, హైదరాబాద్ అత్తాపూర్‌కు చెందిన హరిణి అనే విద్యార్థిని, మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం అచ్చులాపూర్ గ్రామానికి చెందిన మైదం సాత్విక్, మంచిర్యాల జిల్లా దొరగారిపల్లెకు చెందిన గట్టిక తేజస్విని, ఖమ్మం జిల్లా ముదిగొండకు చెందిన వాగదాని వైశాలి, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన చిప్పా భార్గవి.. వారి వారి ఇళ్లలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పతూరు గ్రామానికి చెందిన శ్రీజ ఒకేషనల్ ఫస్టియర్ పరీక్షలు రాసింది. నిన్న వచ్చిన ఫలితాల్లో ఫెయిల్ అవుతానేమోనని, ఫెయిల్ అయితే అందరి ముందు అవమానం ఎదుర్కోవాల్సి వస్తుందేమోననే భయంతో ఫలితాలకు ముందు రోజు.. అంటే మంగళవారం రాత్రి పురుగుల మందు తాగింది. దీంతో వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు శ్రీజను సమీపంలోని ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. బుధవారం వచ్చిన పరీక్ష ఫలితాల్లో శ్రీజ పాసైనట్లు వచ్చింది. దీంతో శ్రీజ తల్లిదండ్రులు బిడ్డను పట్టుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆయా విద్యార్థుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# మలేరియా నియంత్రణ చర్యలు చేపట్టాలి.. డా,వెంకటరమణ డీఎంహెచ్ఓ

**వరంగల్, అక్షిత బ్యూరో:**






ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ అధ్యక్షతన కీటక జనిత వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భ ంగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ ఈ సంవత్సరం మలేరియా దినోత్సవ నినాదం " మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరి యా పై పోరాటాన్ని వేగవంతం చేయడం " ద్వారా 2030 వరకు 90% మలేరి యా కేసులను నిర్మూలించడం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ లక్ష్యాన్ని నిర్దేశించిందనీ తదనుగుణంగా వరంగల్ జిల్లాలో మలేరియా నియంత్రణ చర్యలు చేపట్టాలని రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుండే వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో ఇంటింటి సర్వే చేపట్టాలని తెలిపారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో " యాంటీ లార్వల్ ఆపరేషన్ " చేపట్టాలని, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా మలేరియా వ్యాధి నిర్మూలనలో భాగంగా జిల్లాలోని 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 20 గ్రామాలలో ముందస్తు జ్వర పీడిత సర్వే చేపట్టడం జరుగుతుందని, తద్వారా మలేరియా వ్యాధి లక్షణాలు లేని వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించడం ద్వారా ఇతరులకు సోకకుండా నివారించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో మరియు పట్టణ పరిధిలో ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రైడే పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అసిస్టెంట్ మలేరియా అధికారి మాడిశెట్టి శ్రీనివాస్, వైద్యాధికారులు డాక్టర్ కిరణ్, డాక్టర్ యశస్విని, డెమో అనిల్, విజయేంద్ర కుమార్, పాలకుర్తి సదానందం, మధుకర్, రాజశేఖర్, చక్రపాణి, కుమార స్వామి, పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది, జన్ను కోర్నేలు ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నగర అభివృద్ధికి ప్రత్యేక బ్లూ ప్రింట్ తయారు చేయాలి



**వరంగల్, అక్షిత బ్యూరో :**

హైదరాబాద్ తరహాలో వరంగల్ నగరాన్ని కూడా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వటాన్ని స్వాగతిస్తున్నామని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు తెలియజేసినారు. వరంగల్ లోక్ సభ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ నగర అభివృద్ధి కోసం మామునూరు ఎయిర్ పోర్ట్ పునర్నిర్మాణం ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తి కాకతీయ విశ్వవిద్యాలయం ప్రక్షాళన అండర్ డ్రైనేజ్ నిర్మాణం లాంటి హామీలను ఇవ్వటాన్ని స్వాగతిస్తున్నాం కానీ వరంగల్ నగర మాస్టర్ ప్లాన్ ని ఆమోదించడంతోపాటు గతంలో నగర అభివృద్ధికి 300 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధిని పునరుద్ధరించటం నియోమెట్రో రైల్ నిర్మాణం రైల్వే డివిజన్ సాధించటం భద్రకాళి కారిడార్ నిర్మాణం శిల్పారామం నిర్మాణం కాకతీయ మ్యూజియం స్ట్రాటజిక్ నాల డెవలప్మెంట్ రెండవ రాజధాని ప్రతిపాదన పేదలకు ఇళ్ల నిర్మాణం లాంటి వాటితో ఒక ప్రత్యేక బ్లూ ప్రింట్ ని తయారు చేసి వరంగల్ నగరాన్ని దేశంలోనే ఒక ఉన్నత శ్రేణి నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన ఈ పది సంవత్సరాల కాలంలో వరంగల్ నగరము ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదు కాబట్టి నగర అభివృద్ధికి ఒక ప్రత్యేకమైన బ్లూ ప్రింట్ తయారు చేయాలని అభిప్రాయపడినారు.

# ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

చిట్యాల మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణంలో ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ అద్యక్షుడు మేడి హరి కృష్ణ ఆధ్యర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను రైస్ మిల్లర్స్ అద్యక్షుడు తేరటుపల్లి హనుమంతు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తేరటుపల్లి హనుమంతు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజలు దాంర్తిని తీర్చేందుకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడము అభినందినీయమని. ఎండలు ఎక్కువగా ఉన్నందున చిన్నారులు,వృద్దులు జాగ్రత్తగా ఉండాలి. మండుటెండలో వచ్చే పాదాచారులకు చలివేంద్ర ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆనంతరం ఈ యొక్క చలివేంద్రంను ఏర్పాటు చేసిన సంస్థ అద్యక్షుడు మేడి హరికృష్ణ ను అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో బొబ్బని లవకుమార్,గడగోజు ఏల్లాచారి,నందిపాటి హరిష్,నర్ర ఉపేందర్ రెడ్డి,ఎదుళ్ళ నర్సిరెడ్డి,అంజన పల్లి శివసాయి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగం కాకండి, ఆలోచించండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

## మెట్రో రైల్లో ప్రయాణం చేస్తూ, ప్రయాణం చేసే ప్రజలను రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించమని కోరినబి ఆర్ ఎస్ నాయకులు



**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

మెట్రో రైల్లో ప్రయాణించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాజీ మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు మరియు మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిఎల్బీనగర్ నుంచి కూకట్ పల్లి వరకు మెట్రో రైల్లో ప్రయాణించిన మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ,ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ,ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం ,దయనంద్ గుప్తా , ఉద్యమకారులు, పలువురు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .అనంతరం కూకట్ పల్లి చేరుకోగానే కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ , ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ,కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. స్వాగతం పలకడం జరిగింది .అనంతరం పలువురు మాట్లాడుతూ ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు 10 ఏళ్ల పాలనలో గ్రేటర్ హైదరాబాద్ ను అభివృద్ధి చేసింద్రు అని తెలిపారు .హైదరాబాదుకు లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి హైదరాబాద్ అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. కావున మల్కాజిగిరి పార్లమెంట్ ప్రజలారా ఆలోచించండి. ఆగం కాకండి కారుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరుతున్నాము అని మెట్రోలో ఉన్న ప్రజలను కోరారు.

# కుంభం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**వలిగొండ ఏప్రిల్ 25 అక్షిత ప్రతినిధి**

వలిగొండ మండల పరిధిలోని కెర్చిపల్లి గ్రామం నుండి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గ్రామ శాఖ అధ్యక్షులు కందకట్ల సత్తిరెడ్డి,కళ్ళం అచ్చిరెడ్డి,వలమల్ల అమరేందర్, దయ్యాల కృష్ణ,దయ్యాల యాదయ్య,దయ్యాల ఐలయ్య, దొడ్డారపు పెంటయ్య,భర్మ గణేష్,భర్మ శ్రీ శైలం,శిలోజు వెంకటేష్ చారి,కళ్ళెం రామరెడ్డి,లోడె యాదయ్య,శ్యామల లక్ష్మయ్య,కందడి నర్సిరెడ్డి, దయ్యాల సత్యనారాయణ, కందడి రాంచంద్రారెడ్డి, గుండు సత్తిరెడ్డి,కందగట్ల లక్ష్మారెడ్డి,కందకట్ల వెంకట్, రెడ్డి కళ్ళెం సత్తిరెడ్డి బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో వలిగొండ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మె వెంకటేశం,యూత్ అధ్యక్షులు లోడె శ్రీకాంత్,ఉపాధ్యక్షులు కోల వెంకటేష్, గునిగంటి బాలయ్య, శివకుమార్, పాల్గొన్నారు..

# సాయిబాబా ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :**

చేవెళ్ల పార్లమెంట్ బిఆరెస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపునకు అనుసరించాల్సిన విధి విధానాలపై గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అధ్యక్షతన ముఖ్య నాయకులు మరియు బూత్ కమిటీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బూత్ఈ స్థాయిలో ప్రతీ ఒక్కరు కష్టపడాలని, మే వెంటే మేమంతా ఉంటామని తెలిపారు. ఈ సారి బీసీ వ్యక్తులు రాజకీయాల్లో రాణించాలంటే మమందరం కల్సి పనిచేలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు ,వార్డు మెంబర్లు గొర్రెంక సతీష్ ముదిరాజ్, నరేష్ దారుగుపల్లి, రాజు నాయక్, ,ఏరియా కమిటీ సభ్యులు ,ముఖ్య నాయకులు, బూత్ కమిటి ఇంచార్జి మరియు కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# అభివృద్ధి ప్రదాత నామకే మా ఓటు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**


బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గురువారం ఉదయం ఖమ్మం లోని పెవిలియన్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ నుంచి మంచి స్పందన లభించింది. గ్రౌండ్ లో వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్ మంచినీటి పైపు లైన్ పంపు ఏర్పాటు తో పాటు షటిల్ కోర్టు లో వసతులు కల్పించి న నాయకుడు నామ అని వాకర్స్ తెలిపారు. గ్రౌండ్ ను అభివృద్ధి చేసిన నామ గారికి వాకర్స్ క్లబ్ తరపున అధ్యక్షుడు కార్పొరేటర్ ఆయిన బుడిగం శ్రీనివాస్ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. నామ ఇచ్చిన లక్షలాది రూపాయల నిధులతోనే గ్రౌండ్ లో వాకింగ్ ట్రాక్ వాటర్ పైపు లైన్ పంపు షటిల్ కోర్టు తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. తప్పనిసరిగా ఈ సారి కూడా నామ గారికే ఓటు వేసి గెలిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి ప్రదాతకే తమ ఓటు అని చెప్పారు. ఈ సందర్భంగా గ్రౌండ్ లో వాకింగ్ చేస్తున్న ప్రతి ఒక్కరిని నామ కలిసి ఈ ఎన్నికల్లో తనకే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మంచి మెజార్టీతో గెలిపిస్తే అన్ని విధాలా అండగా ఉండి మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే తప్పనిసరిగా బీఆర్ ఎస్ ఎంపీలు గెలవాలన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఎన్నో సమస్యలపై గొంతు విప్పి పోరాడానని చెప్పారు. ప్రతి ఒక్కరూ తన గెలుపునకు కృషి చేసి పార్లమెంట్ కు పంపిస్తే జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లాలో రూ 8 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకొచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బుడిగం శ్రీను కార్యదర్శి వెంకట్ 49వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పార్థసారధి డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ మన్యం వెంకట రమణ భాస్కర రావు ఉయ్యూరు కోటయ్య, జక్కుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి నామినేషన్ దాఖలు

## -మంత్రులు తుమ్మల పొంగులేటి ఎంపీ రేణుకా చౌదరి తో కలిసి నామినేషన్ కు ర్యాలీగా

## -మద్దతు తెలిపిన వామపక్షాలు



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డినామినేషన్ సందర్భంగా ఖమ్మంలో గురువారం జోష్ నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారు అయ్యాక తొలిసారిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో కలిసి ఖమ్మం రాగా ఖమ్మం కాంగ్రెస్ శ్రేణుల నుంచి రఘురాం రెడ్డికి కోలాట నృత్యాలు డప్పు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం లభించింది. ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు నయాబజార్ కళాశాల నుంచి కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రఘు రాం రెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి కాంగ్రెస్ శాసన సభ్యులు కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ తో కలిసి తో కలిసి కొత్త కలెక్టరేట్ వరకు ర్యాలీ గా వచ్చారు. ద్విచక్రవాహనాలు ఆటోలు కార్లలో వందలాదిగా తరలి వచ్చారు. అనంతరం కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్ కు నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కాంగ్రెస్ ఖమ్మం నగర అధ్యక్షుడు జావేద్ మద్దినేని బేబీ స్వర్ణ కుమారి ముప్పా విజయ బాబు తుళ్ళూరి బ్రహ్మయ్య బొర్రా రాజశేఖర్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రాజెక్టు నిర్మాణ పనులకు మాత్రమే ఇసుక సేకరణ ...

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రాజెక్టు నిర్మాణ పనులకు మాత్రమే ఇసుక సేకరణకు అనుమతులు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో దేవాదుల ఎత్తిపోతల పథకం లో భాగంగా పాలకుర్తి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి చెక్ డ్యామ్ నుండి ఇసుకను సేకరించేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఇసుక కమిటీ సమావేశంలో నీటిపారుదల, మైన్స్ , భూగర్భ జల శాఖ, పంచాయతీ , గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు పాల్గొని ఇసుక సేకరణ పై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గొల్లపల్లి చెక్ డ్యాం నుండి ఇసుక సేకరించనున్న విధానాన్ని మ్యాపు ద్వారా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాలకుర్తి రిజర్వాయర్ పనులకు మాత్రమే ఇసుక సేకరణ జరగాలని, అందుకుగాను స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఇసుక తరలించే టిప్పర్ల వాహనాల ముందు భాగంలో బ్యానర్లు కట్టించాలని, జి.పి.ఎస్. ఏర్పాటు చేసి లైసెన్స్ కాపీ అందజేయాలని, సంబంధిత ఇసుక రవాణా వివరాలను గ్రామపంచాయతీ లోను, మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలోనూ నోటీస్ బోర్డులో ప్రదర్శి ంప చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి అనిల్ కుమార్, జనగామ డివిజన్ నీటిపారుదల అధికారి ప్రవీణ్, ఏడి మైన్స్ విజయ్ కుమార్, ఏడి గ్రౌండ్ వాటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# మలేరియా కట్టడిలో మనం



ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలు ఏప్రిల్ 25న 'ప్రపంచ మలేరియా దినం' నిర్వహిస్తున్నాయి. ప్రపంచ దేశాలు 2000 నుంచి మలేరియా నిర్మూలన, రోగ నిర్ధారణ, వైద్య రంగాల్లో గుణాత్మక ఫలితాలను సాధించి పిల్లలతో పాటు పెద్దలనూ మలేరియా నుంచి కాపాడుకుంటున్నాయి. ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా 106 దేశాల్లో 330 కోట్ల మంది మలేరియా అంచున ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. 2021లో విశ్వవ్యాప్తంగా 6.27 లక్షల మలేరియా కారణ మరణాలు సంభవించడం విచారకరం.ప్రపంచ దేశాలు మలేరియా నిర్మూలనకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని, కొన్ని దేశాలు 'మలేరియా రహిత దేశాలు'గా ప్రకటించబడ్డాయని ఐక్యరాజ్యసమితి అభినందన పూర్వకంగా హర్షాన్ని వ్యక్తం చేసింది. వరుసగా మూడేళ్ల పాటు మలేరియా కేసులు నమోదుకాని దేశాలను 'మలేరియా రహిత దేశాలు'గా ఐరాస ప్రకటిస్తున్నది. 2007లో యూఏఈ, 2016లో శ్రీలంక లాంటి 9 దేశాలు, నేడు 43 దేశాలను ఐరాస జీరో మలేరియా దేశాలుగా ప్రకటించింది. 2025 నాటికి మరి కొన్ని దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు పటిష్టమైన కార్యాచరణ అమలు పరుస్తున్నాయి.

2019లో మలేరియా కేసులు బయటపడుతున్న 87 దేశాల్లో 46 దేశాలు 10 వేల కన్నా తక్కువ కేసులను నమోదు చేశాయని, 2000లో 26 దేశాలు మాత్రమే ఉన్నాయని ఐరాస గుర్తుచేసింది. 2020 నాటికి మరో 24 దేశాలు గత మూడేళ్లుగా మలేరియా కేసులు నమోదు కాలేదని, వీటిలో 11 దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరాయని వివరించింది. చైనా, ఇరాన్, మలేషియా లాంటి మరో 8 దేశాలు 2020 నాటికి 'జీరో మలేరియా' దేశాలుగా గుర్తింపు పొందాయి. భూటాన్, కోస్టారికా, నేపాల్‌లు ఏడాదికి 100 లోపు కేసుల నమోదుతో మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయి. 2027 నాటికి ఇండియా 'మలేరియా రహిత దేశం'గా వుండాలన్నది మన లక్ష్యం. మలేరియాకు కారణమైన దోమ కాటును నివారించడం ప్రథమ కర్తవ్యంగా బావించాలి. దోమ కాటు నివారణకు దోమ తెరలు, దోమలను వికర్షించే క్రీమ్‌లు/ద్రవాలు/కాయిల్స్/మ్యాట్స్ వాడటం, శరీర అవయవాలు కప్పుకునేలా దుస్తువులు ధరించడం, తలుపులు కిటికీలకు ఇనుప నెట్లు అమర్చుకోవడం లాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మురికి నీటి నిల్వలు లేకుండా స్వచ్ఛ భారత్ నిర్వహించడం లాంటివి మలేరియా నిర్మూలనకు దోహదపడతాయి. మలేరియా నివారించదగిన వ్యాధి. సరైన అవగాహనతో అడ్డుకట్ట వేయడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. మలేరియా సోకినా భయపడకుండా అందుబాటులో ఉన్న సరైన చికిత్సతో సకాలంలో వైద్య సలహాలు తీసుకుంటే ప్రాణాపాయం తప్పుతుంది. కరోనా విపత్తు విజఅంభణతో మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించాల్సి రావచ్చుని మరువరాదు. మలేరియాను సమర్థవంతంగా కట్టడి చేయడానికి దోమల నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, వ్యాధి నిర్ధారణ, సరైన చికిత్సల పట్ల ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకోవడంతో పాటుగా అవసర నిధుల కేటాయింపు సమయానుకూలంగా జరగాలి. మలేరియాకు చికిత్స కన్న నివారణే సులభమని గమనిస్తూ, మలేరియా రహిత భారతదేశ నిర్మాణంలో మనందరం చేయి చేయి కలిపి ఆరోగ్య భారతాన్ని సుసాధ్యం చేద్దాం.

## యాక్సిస్ బ్యాంక్‌కు రూ.7,130 కోట్ల లాభాలు




**న్యూఢిల్లీ :**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జనవరి నుంచి మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో యాక్సిస్ బ్యాంక్ రూ.7,130 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.5,728.4 కోట్ల నష్టాలు చవి చూసింది. ప్రయివేటు రంగంలోని ఈ బ్యాంక్ గడిచిన క్యూ4లో 11.5 శాతం వృద్ధితో రూ.13,089 కోట్ల నికర వడ్డీపై ఆదాయం (ఎన్ఐఐ) నమోదు చేసింది. కొన్ని ప్రాధాన్యతల అంశాలపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా 2023-24లో మెరుగైన ఫలితాలను సాధించామని యాక్సిస్ బ్యాంక్ ఎండి, సిఇఒ అమితాబ్ చౌదరీ పేర్కొన్నారు. మార్చి ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.58 శాతం నుంచి 1.43 శాతానికి.. నికర ఎన్‌పిఎలు 0.36 శాతం నుంచి 0.31 శాతానికి తగ్గాయి.

## ఐటి కంపెనీల రెవెన్యూలో స్తబ్దత

**న్యూఢిల్లీ :**

భారత ఐటి కంపెనీల రెవెన్యూలో స్తబ్దత చోటు చేసుకోనుందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. అమెరికా, యూరప్ లాంటి అంతర్జాతీయ సూక్ష్మ గణంకాల్లో నెలకొన్న ఒత్తిడి ఐటి కంపెనీలపై ప్రతికూల ప్రభావాన్ని చూపనుందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఏడాదికేడాదితో పోల్చితే రెవెన్యూలో 5-7 శాతం పెరుగుదల ఉండొచ్చని పేర్కొంది. గడిచిన 2023-24లో 6 శాతం లోపు వృద్ధి చోటు చేసుకుందని పేర్కొంది. గత దశాబ్ద కాలంలో సగటున 12 శాతం వృద్ధి నమోదయ్యింది. దీంతో పోల్చితే వరుసగా రెండేళ్ల పాటు ఐటి రంగం ఒత్తిడిని ఎదుర్కొనుందని క్రిసిల్ పేర్కొంది. అమెరికా, యూరప్ మార్కెట్లలో ఐటిపై వ్యయాలు తగ్గించుకోవడమే ప్రధాన కారణమని తెలిపింది.



# కొటాక్ మహీంద్రాకు భారీ షాక్




### క్రెడిట్ కార్డుల జారీ నిలిపివేత
### ఆన్‌లైన్‌లో సేవింగ్ ఖాతాలపై ఆంక్షలు
### ఆర్‌బిఐ ఆదేశాలు
### ఐటి నిర్వహణలో లోపాలపై చర్యలు

**న్యూఢిల్లీ :**

ప్రయివేటు రంగంలోని కొటాక్ మహీంద్రా బ్యాంక్‌కు రిజర్వ్ బ్యాంక్ భారీ షాక్ ఇచ్చింది. క్రెడిట్ కార్డుల జారీని తక్షణం నిలిపి వేయాలని బుధవారం ఆదేశించింది. అదే విధంగా ఆన్‌లైన్, మొబైల్ బ్యాకింగ్ పద్దతుల్లో కొత్త ఖాతాదారులను చేర్చుకోవడానికి వీలు లేదని స్పష్టం చేసింది. కొటక్ మహీంద్రా బ్యాంక్ ఐటి రిస్క్ మేనేజ్‌మెంట్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్‌లో లోపాలను గుర్తించడంతో ఆర్‌బిఐ చర్యల తీసుకుంది. ఆర్థిక సంవత్సరం 2022-23లో ఐటి ఆడిట్‌లో గుర్తించిన లోపాల ఆధారంగా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. ఆయా లోపాలు, సమస్యలను పరిష్కరించడంలో బ్యాంక్ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది.

బ్యాంక్ ఐటి ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్, ప్యాచ్ అండ్ ఛేంజ్ మేనేజ్‌మెంట్, యూజర్ యాక్సెస్ మేనేజ్‌మెంట్, వెండర్ రిస్క్ మేనేజ్‌మెంట్, డేటా సెక్యూరిటీ, డేటా లీక్‌లను ప్రివెన్షన్ ఎత్తుగడలు లోపభూయిష్టంగా ఉన్నాయని కేంద్ర బ్యాంక్ తెలిపింది. ముఖ్యంగా ఐటి రిస్క్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ గవర్నెన్స్ విషయంలో రెండు సంవత్సరాలుగా మార్గదర్శకాలు పాటించ లేదని గుర్తించినట్లు పేర్కొంది. ఇకపై బ్యాంకు ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ ఛానెల్స్ ద్వారా కొత్త ఖాతాదారులను చేర్చుకోవడంతో పాటు కొత్త క్రెడిట్ కార్డులను జారీ చేయడం నిలిపివేయాలని ఆదేశించినట్లు పేర్కొంది. కాగా.. ప్రస్తుతం ఉన్న క్రెడిట్ కార్డు వినియోగదారులతో పాటు ఇతర వినియోగదారులకు గతంలో మాదిరిగానే సేవలు అందించవచ్చని తెలిపింది. ఆర్‌బిఐ నుంచి ముందస్తు అనుమతితో కొటాక్ మహీంద్రా బ్యాంక్‌లో సమగ్ర ఆడిట్ నిర్వహించాల్సి ఉంటుంది. దాన్ని రిజర్వ్ బ్యాంక్ సమీక్షించి, ఆ బ్యాంకు చేపట్టిన చర్యలపై సంతృప్తి చెందితే ఆంక్షల ఎత్తివేతపై నిర్ణయం తీసుకుంటుంది. 2020లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌పైనా ఆర్‌బిఐ ఈతరహా ఆంక్షలనే విధించింది. క్రెడిట్ కార్డుల జారీని నిలిపివేసింది. 2021 ఆగస్టులో ఆంక్షలు ఎత్తి వేసింది.

## విమానంలో పిల్లలకు తల్లిదండ్రుల పక్కనే సీటు ఇవ్వాలి- డిజిసిఎ ఆదేశాలు

**న్యూఢిల్లీ :**

విమాన ప్రయాణంలో 12 ఏళ్ల లోపు పిల్లలకు తల్లిదండ్రుల పక్కనే సీటును కేటాయించాలని ఎయిర్‌లైన్స్ కంపెనీలకు డైరెక్టర్ జనరల్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) ఆదేశాలు జారీ చేసింది. తల్లిదండ్రులు, సంరక్షకులతో పిల్లలు ప్రయాణించిన సందర్భాల్లో చాలాసార్లు దూరంగా కూర్చోవాల్సిన పరిస్థితి వస్తోందంటూ ఫిర్యాదులు రావడంతో డిజిసిఎ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే పిల్లలకు తప్పనిసరిగా తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరి పక్కనే సీటును కేటాయించాలని తెలిపింది.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

**బిజినెస్..**

## డీ డెకార్ కొత్త బ్రాండ్ సన్సార్





**హైదరాబాద్ :**

సాఫ్ట్ ఫర్నీషింగ్ ఫ్యాబ్రిక్స్ తయారీదారు డీ డెకార్ కొత్తగా సన్సార్ బ్రాండ్‌ను ఆవిష్కరించినట్లు ఆ సంస్థ తెలిపింది. దీనికి బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌ను ప్రచారకర్తగా నియమించుకున్నట్లు వెల్లడించింది. ఈ కొత్త బ్రాండ్ ఇంటి అలంకరణలో ల్యాండ్ స్కేప్‌ను పూర్తిగా మార్చి వేసేందుకు ఆవిష్కరించినట్లు సన్సార్ బిజినెస్ హెడ్ సంజన అరోరా పేర్కొన్నారు. తాము ఆధునిక వినియోగదారునికి సరికొత్త జీవనశైలీ ఎంపికను అందిస్తున్నామన్నారు.

## టెస్లాలో ఆరు వేల మందిపై వేటు

**న్యూయార్క్ :**

ఎలన్ మస్క్‌కు చెందిన టెస్లా తన టెక్సాస్, కాలిఫోర్నియాలోని సుమారు 6,020 మంది ఉద్యోగులను తొలగించనుంది. ఆర్థిక మాంద్యం భయాందోళనల నేపథ్యంలో పొదుపు చర్యలకు దిగినట్లు తెలుస్తోంది. వాహన విక్రయాలు తగ్గుముఖం పడుతుండటం, ఎలక్ట్రిక్ వాహనాలకు మార్కెట్‌లో పెరిగిన పోటీ కారణంగా కంపెనీపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాయిటర్స్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. జూన్ 14 నుంచి కాలిఫోర్నియాలో 3,332 మంది ఉద్యోగులను, టెక్సాస్‌లో 2,688 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు విశ్లేషించింది. టెస్లా ప్రపంచవ్యాప్తంగా 10 శాతానికి పైగా ఉద్యోగులపై వేటు వేయనుందని గత వారం రిపోర్టులు వచ్చిన విషయం తెలిసిందే.



# ప్రభుత్వ స్థలంలో కబ్జా బాగోతం..

## ఫిర్యాదులు అందిన చర్యలు చేపట్టని రెవెన్యూ అధికారులు.





**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలు కాపాడటంలో రెవెన్యూ అధికారులు విఫ్లమైపోతున్నారని బలంగా విమర్శలు వినిపిస్తున్నాయని చేతులు కాలాక ఆకులు పట్టుకట్టుగా సామెత గా ఉంది నీ సాయి పూజ కాలనీ డాక్టర్ బస్తీ రాజు బస్తీలో జోరుగా ప్రభుత్వ స్థలాలలో కబ్జాలు పట్టపగలే స్టేడియం కు వెళ్లే దారిలో 120/119 సర్వేనెంబర్ ఏకంగా ప్రభుత్వ సూచిక బోర్డు సాక్షాత్తు ఎదురుగనే. ఏకంగా కాంపౌండ్ వాల్ రూము కట్టి పెయింటింగ్ కూడా వేస్తున్నారు అని స్థానికులు ఫిర్యాదులు అందించిన ఆర్ఐ వివరణ కోసం మీడియా ఫోన్ చేయగా ఫోను స్పందించరు అంటే అధికారుల కబ్జారులతో మొలకత్. అయినట్టేనా.? ఇదే విషయంపై తాసిల్దార్ కు వివరించగా చర్యలు చేపడతాం అన్నారు. కానీ నేటికీ చర్యలు చేపట్టకపోవడం గమనార్హం..?ఏమిటని స్థానికులు బలంగా వినిపిస్తున్నారు ఒక ప్రక్కన ఎన్నికల విధుల్లో అధికారులు ఉండగా ఇదే అదనగా భావించిన బుకబ్జాదారులు ప్రభుత్వ స్థలాలనే టార్గెట్ గా చేసుకొని 59 జీవో ఉందంటూ.నిర్మాణాలు. చేపడుతున్నారు. అసలే గత ప్రభుత్వ లో అవకతవకలు జరిగాయని దీనిపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత సయానా మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలుపుదల చేస్తూ తర్వాత పరిశీలన చేసి వివరిస్తామని తెలిపారు.అయినా ఆగని అక్రమ నిర్మాణాలు గండిమైసమ్మ మండల పరిధిలో వీటిపై పరిశీలిన చేసి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు..

# మలేరియాను నిర్మూలిద్దాం,

## మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి డిప్యూటీ డిఎంహెచ్వో ధరణి కుమార్






**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :**

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం నాడు ఇబ్రహీంపట్నం నందు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ధరణి కుమార్ జండా ఊపి మలేరియా ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ధరణి కుమార్ మాట్లాడుతూ దోమల నివారణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ,ప్రతి గ్రామంలో నీటి నిల్వలను గురించి తెలియజేయాలని ,ప్రతి శుక్రవారం డ్రై డె గా పాటించాలని ,పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అప్పుడే దోమల నివారణ తగ్గుతుందని, దోమల నివారణ తగినప్పుడే మలేరియా వ్యాధిని అరికట్టగలమని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ మమత , డాక్టర్ కీర్తన , గోపాల్ రెడ్డి సిహెచ్ఓ , యం హేమ్ లాల్ యస్ యు ఓ , జి చంద్రశేఖర్ సూపర్వైజర్ , వయోలా సూపర్వైజర్ , ఆరోగ్య పాల్గొనడం జరిగింది.

## మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ అక్షిత ప్రతినిధి**



జాతీయ రహదారి పై కోదాడ బైపాస్ సమీపంలో దుర్గాపురం స్టేజీ వద్ద ఈరోజు తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 6గురు మృతి చెందగా, 4గురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సంతాపం, సానుభూతి తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయ పడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను కోరినట్లు వారు తెలిపారు. రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కుటుంబం భార్యా భర్తలు చనిపోవడం జరిగిందని ఆ ఘటన మరువక ముందే ఈరోజు ఈ ఘటన జరిగి 6గురు మరణించడం చాలా భాదాకరమన్నారు ప్రయాణికులు డ్రైవింగ్లో మెలకువలు పాటించి అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలని వారు సూచించారు.

# హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు ...

## – భువనగిరి కేసీఆర్ రోడ్ షో కు తరలిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదని మాజీ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రమణారెడ్డి,మాజీ సర్పంచుల అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి లు అన్నారు. గురువారం మండలం లోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున భువనగిరిలో ఏర్పాటు చేసిన కేసీఆర్ రోడ్ షో కు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారంటీలలో ఉచిత బస్ ప్రయాణం తప్ప పూర్తిస్థాయిలో ఏ ఒక్క హామీ అమలు కాలేక పోయిందన్నారు. ప్రస్తుతం జరిగే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే మరో సారి మోసపోవడం ఖాయమన్నారు . ఈ ప్రాంత కుర్మ బిడ్డ క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, భువనగిరి గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయం అన్నారు. ఆదరించి లోక్ సభకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే స్కాములు కుంభకోణాలు తప్ప అభివృద్ధి జరగదని ,తస్మాత్ జాగ్రత్త అన్నారు. ఇచ్చిన ఏ ఒక్క గ్యారంటీ కూడా కాంగ్రెస్ అమలు చేయలేకపోయిందని చేతకాని హామీలతో ప్రజలను మోసం చేసే కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలన్నారు..ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కనకయ్య గౌడ్ , మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, చల్ల శ్రీనివాస్ రెడ్డి, పలు గ్రామాల గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# గురుకులంలో కొలువు.. బిఆర్ఎస్‌లో నెలవు

## ఆర్డీఓ శ్రీనివాసరావుకు ఎంపిటిసి బెజ్జం సాయి ఫిర్యాదు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ప్రభుత్వ గురుకుల గిరిజన పాఠశాలలో పనిచేస్తున్న వ్యక్తి బిఆర్ఎస్ పార్టీ కండువాతో విలేకరుల సమావేశంలో హాజరైనాడని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ దిలావర్ పూర్ ఎంపీటీసీ బెజ్జం సైదులు సాయి గురువారం మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. దామరచర్ల మండలం కొత్తపేట




గ్రామపంచాయతీ చెందిన ధనావత్ ప్రకాష్ ప్రస్తుతం దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో ఔట్సోర్సింగ్ ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తూ ప్రభుత్వం నుండి వేతనం పొందుతున్నాడని పేర్కొన్నారు. సదరు వ్యక్తి బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా పార్టీ కండువాలతో మిర్యాలగూడ పార్టీ కార్యాలయంలో ఈనెల 18న జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ కండువా వేసుకొని సమావేశంలో మాట్లాడినారని ఆయన ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. దానికి సంబంధించిన ఫోటోలు వీడియోలు, ఆర్ డి ఓ కు అందజేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నియామ, నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వ్యక్తి పై తగు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆయన ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

# మేయర్ సుధారాణి రాకను వ్యతిరేకిస్తున్న నేతలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీలో చేరిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి కి నిరసన ఎదురైతుంది%ౌ%.ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరిన కొద్దీ గంటల్లలోనే గుండు సుధారాణికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ లు మీడియా సమావేశం నిర్వహించారు%ౌ% ఈ సమావేశంలో తూర్పు లోని డివిజన్ ల కార్పొరేటర్ లు పాల్గొనీ మేయర్ గుండు సుధారాణి ఒంటరిగా%ౌ% కాంగ్రెస్ పార్టీ లో చేరారని,మేయర్ సుధారాణి రాకను తాము వ్యతిరేకిస్తున్నామన్నారు%ౌ%వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖను కాదని కాంగ్రెస్ పార్టీలో చెరారని,బి ఆర్ ఎస్ గుండు సుధారాణి ని నిరాకరించారని అన్నారు సుధారాణి కి పెద్దగా ప్రాదాన్యత లేదని ఎన్నడు ప్రజల్లో లేదని కాంగ్రెస్ పార్టీలోకి సుధారాణి రావడం ను వ్యతిరేకిస్తున్నామన్నారు%ౌ%గుండు సుధారాణి పార్టీలోకి వస్తే పార్టీ కలుషితం అవుతుందని, సుధారాణి అహంకారపురితంగా వ్యవహరిస్తుందని ఇప్పటికైనా అధిష్టానం అర్దం చేసుకువాలని కోరారు.



# బీజేపీ పదేళ్ల పాలన అంతా డొల్ల..

## సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అభివృద్ధి ఏది..?

## దేవుడి పేరుతో ఓట్లా !సిగ్గు సిగ్గు

## ఒట్టులతో కాంగ్రెస్ తీరు



**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

దేశంలో బీజేపీ పార్టీ పదేళ్ల పాలన అంతా డొల్ల..సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అంటారు.. మరి అభివృద్ధి ఏదని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. గురువారం రాత్రి స్థానిక వినాయక చౌరస్తా వద్ద జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ ఇంత అన్యాయం ఇంకెక్కడైన వుంటాదా? బీజేపీ పాలనలో దేశం పరువు పోయిందన్నారు. బిజెపి దేవుడి పేరుతో ఓట్లు దండుకుంటుదని, కాంగ్రెస్ ఏమో దేవుడి మీద ఒట్టులతో కాలం గడుపుతున్నారు.యాదాద్రి ఆలయాన్ని అద్భుతమైన రీతిలో అభివృద్ధి చేసినని ఎప్పుడు రాజకీయం చేయలేదు అన్నారు. భువనగిరిలో బీజేపీ, కాంగ్రెస్ చేతులు కలిపి ఇక్కడి మున్సిపాలిటీ లో ఈ రెండు పార్టీలు కుమ్మక్కయి చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు పంచుకున్నాయన్నారు. నరేంద్ర మోడీ వ్యవసాయ మోటర్లను మీటర్లు పెట్టమని ఒత్తిడి చేసిండు.. అయిన తలొగ్గలేదన్నారు. ఇవ్వాళ బీజేపీ కి ఓటేస్తే మోటర్లను మీటర్లు పెడతారు.. రాష్ట్రం నీ అడుగడుగునా ఇబ్బందులు పెడుతుందన్నారు. భౌష్యత్తు మిది యువత మంచిగా ఆలోచన చేయాలన్నారు. కులం మతం లేకుండా సుపరిపాలన చేసినం, తెలంగాణ ను ఒడ్డుకు తెచ్చిన.. అందరూ సంతోషం గా ఉండేలా పని చేసిన, వడ్లు కూడా మంచిగా కొన్నామన్నారు. కాంగ్రెస్ అన్ని మాయ మాటలు చెప్పి మోసం చేశారని, రైతు బంధు కొందరికే ఇచ్చారని ఆరోపించారు. ప్రాజెక్టులాల్లో నీళ్లు వున్నా ఇవ్వడం లేదని కరంట్ కూడా కట్ చేస్తున్నారని కాంగ్రెస్ ది దుర్మార్గపు పాలన అన్నారు. అన్నదాతలు ఆత్మహత్య లు చేసుకుంటున్నారని పంటలు అన్ని ఎండిపోయాయిని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక యుద్ధం చేద్దామన్నారు.గురుకులాల్లో కల్తీ అన్నం తిని విద్యార్థులు చనిపోతున్నారని, చేనేతల సంక్షేమం కోసం తెచ్చిన అన్ని పథకాలు రద్దు చేశారని చెప్పారు.

**కాంగ్రెస్ పాలన అంతా బోగస్...**

దాన్యంకి బోనస్ ఇస్తాం అన్నారు... ఇవ్వడం లేదన్నారు.సీఎం యాదాద్రి పై ఒట్టేసి చెపుతున్నాడు కానీ చేయడం లేదని ఇప్పటివరకు రుణమాఫీ చేయలేదని మండిపడ్డారు . తులం బంగారం ఇస్తాం అన్నారు తుస్సు మనిపించారు.420 హామీలునెలకు 2500 మహిళలకు ఇస్తాం అన్నారు మరి ఇవ్వలేదని ప్రశ్నించారు.కాలేజ్ అమ్మాయిలకు స్కూటీ లు ఇస్తామని మరి ఎందుకు ఇవ్వలేదన్నారు. ఇక అన్నదాతల నోట్లో మట్టి పోశారని మండిపడ్డారు. అన్నదాతలు ఆగం అయ్యారని మీ అందరి తరుపున కొట్లాడే ఏకైక వ్యక్తి కేసీఆర్ అన్నారు.పెద్ద మనిషిలా అన్నిటిపై యుద్ధం చేస్తా....గెలిచిన ఓడిన ప్రజల కోసమే నా పోరాటం చేస్తా అన్నారు. తెలంగాణ లో తిరుగులేని శక్తి బిఆర్ఎస్ నా గుండె చీల్చితే తెలంగాణ కనబడు తుందన్నారు. తెలంగాణ ఆగం అయితుంటే ప్రాణం పోయే దాకా కొట్లాడు తా అన్నారు. క్యామ మల్లేష్ ను గెలిపించండని అభివృద్ధి చేస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకంట్ల జగదీశ్వర్ రెడ్డి, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రజల ఆస్తులు కొట్టేసే పన్నాగంలో జగన్

## టిడిపి ప్రతినిధి పట్టాభిరామ్ ఆరోపణలు

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై తెలుగుదేశం సీనియర్ నేత పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం అమరాతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజల ఆస్తులు కొట్టేయడానికి జగన్ పన్నాగం పన్నారని, ఆయన పాదయాత్ర పేరుతో 'నాడు మార్నింగ్ , ఈవినింగ్ వాక్ చేశారని, ఆ సమయంలో ఎక్కడెక్కడ ఆస్తులు , స్థలాలు ఉన్నాయో వాటిపైనే జగన్ చూపు ఉండేదని ఆరోపించారు. ఎక్కడెక్కడ ఏయే భూములు దోచుకోవాలో అప్పుడే లిస్ట్ తయారు చేసుకున్నారని అన్నారు. అధికారంలోకి రాగానే ఆ స్థలాల దోపిడీపై జగన్ దృష్టి పెట్టారని, అసైన్డ్ భూములను లాక్కునేందుకు పేదలపై లాఠీఛార్జి చేయించారని, ప్రభుత్వ భూములు వేల ఎకరాలను తన అనుయాయుల పేరుతో దోచేశారని పట్టాభిరామ్ ఆరోపించారు. పరిశ్రమలు ఏర్పాటు పేరుతో అప్పనంగా అప్పగించేశారని, ఏ ప్రాంతంలో కూడా ఒక్క పరిశ్రమ లేదని, ఉద్యోగం, ఉపాధి లేదని విమర్శించారు. ఒక ప్రణాళిక బద్దంగా ఈ భూదోపిడీ జరిగిందనేది వాస్తవమని.. ప్రభుత్వ ఆస్తులు కూడా తనఖా పెట్టిన ఘనుడు జగన్ అని దుయ్యబట్టారు. ఎపీ సచివాలయం కూడా తాకట్టు పెట్టిన ఘనుడు జగన్మోహన్ రెడ్డని, ఇక ప్రైవేటు ఆస్తులు మాత్రమే ఉండటంతో జగనన్న భూ రక్షణ కాదు...భూభక్షణ చేశారని పట్టాభిరామ్ విమర్శించారు. ప్రజల ఆస్తులకు జగన్ బొమ్మలతో సర్వే రాళ్లు వేశారని, అలాగే ఆస్తి పట్టాలపై జగన్ బొమ్మతో పత్రాలు ఇచ్చారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ఇప్పుడు ప్రైవేటు ఆస్తుల దోపిడీని మొదలు పెట్టారన్నారు. రీ సర్వే పేరుతో ఆస్తులు దోచుకున్న దుర్మార్గపు చరిత్ర జగన్‌దని, సైకో జగన్ రెడ్డి భూదాహానికి సుబ్బారావు కుటుంబం బలి అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ జగన్‌కు అధికారం ఇస్తే మీ ఆస్తులు కోల్పోవాల్సి వస్తుందని, ఇటువంటి సైకో జగన్‌ను ప్రజలంతా తరిమి కొట్టాలని, ఎన్డీఏ కూటమికి విజయం కట్ట బెట్టాలని పట్టాభిరామ్ పిలుపిచ్చారు.

# ముదురుతున్న ఎండలు

## గ్రామాల్లో మంచినీటి సమస్యలు

**కాకినాడ, అక్షిత ప్రతినిధి :**

వేసవి కాలం ముదరడంతో ప్రజలకు తాగునీటి ఇక్కట్లు మొదలయ్యాయి. చాలీచాలని నీటితో కాలం నెట్టుకొస్తున్నారు. ఇప్పుడు అదనంగా కరెంటు కోతలతో ఏ రోజు నీరు వస్తుందో తెలియని పరిస్థితి. గ్రామాల ప్రజల దాహార్తి తీర్చే నిర్వహణ తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఆయా ప్రాంతాల్లో తరచూ ప్రధాన పైప్‌లైన్‌లో లీకేజీల వల్ల కొన్ని గ్రామాలకు నీటి సరఫరా జరగడంలేదు. గత నెల రోజులుగా కరెంటు కోతలతో నీటి ఇబ్బందులు మరింత పెరిగాయి. కొన్ని గ్రామాలకు రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతోంది. కొన్నిచోట్ల కాంట్రాక్టు సిబ్బందికి ఎనిమిది నెలలుగా జీతాలు లేక ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టుకు లక్షలు వెచ్చించి ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేసుకున్నా కరెంటు కోతలతో ప్రయోజనం లేకుండా పోయింది. మండు వేసవిలో గ్రామాల తాగునీటి సరఫరా భారంఆ మారుతోంది. అత్యవసర సేవల్లో ఉన్న తాగునీటి సరఫరా విషయంలో అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# టిడిపికి పెరుగుతున్న ఆదరణ: సోమిశెట్టి

**కర్నూలు,అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలోవైసీపీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని జిల్లా టిడిపి అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసిగెత్తిపోయారని మండిపడ్డారు. జనానికి రూపాయి పంచి పది రూపాయలు దోపిడి చేస్తున్నారని విమర్శించారు. నిత్యావసర సరుకులు, డీజల్, పెట్రోల్, గ్యాస్ ధరలతో పాటు ఆర్టీసీ, విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై ఆర్థికభారం వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.100 చెల్లించి టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకునే కార్యకర్తలకు రూ.2లక్షల వరకు ప్రమాదబీమా సదుపాయాన్ని కల్పించినట్లు తెలిపారు. ఎన్‌డిఎ ప్రచారానికి బ్రహ్మాండంగా స్పందన వస్తోందని అన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు లైన్ క్లియర్

## ఎట్టకేలకు పర్యావరణ అనుమతి లభ్యం

## విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు..!

హైదరాబాద గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు ఎట్టకేలకు పర్యావరణ అనుమతి లభించింది. పర్యావరణ అనుమతులను సిఫారసు చేస్తూ కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు చెందిన నిపుణుల కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో చివరి దశకు చేరుకున్న ప్లాంట్ పనులతో విద్యుత్ ఉత్పత్తి దిశగా అధికారులు అడుగులు వేసే అవకాశం ఉంది. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి థర్మల్ ప్లాంట్ (%పూా%) నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో %పూా% నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనంగా కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ.50 వేల కోట్లకు చేరింది. యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణంలో పర్యావరణ ఉల్లంఘనలో జరిగాయని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (%చీ+ు%)కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. పర్యావరణ అనుమతి కోసం తిరిగి టర్మ్ అండ్ రిఫరెన్స్(%ూా=%) జారీ చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. అనుమతులు వచ్చేవరకు ప్లాంట్ నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశించింది. ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర అధికారులు గత ఏడాది నవంబర్ 8న మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపి పర్యావరణ అనుమతుల కోసం ప్రతిపాదనను కేంద్రానికి పంపారు. ప్రతిపాదనలను పరిశీలించిన నిపుణుల మదింపు కమిటీ ప్లాంటు రెండో దశ నిర్మాణానికి అనుమతులను సిఫార్సులను చేసింది. కొన్ని షరతులతో కూడిన అనుమతిని పర్యావరణ శాఖ మంజూరు చేసింది. పర్యావరణానికి ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని అనుమతులు సూచించింది. ముఖ్యంగా ప్లాంట్ పరిసరాల్లో మూడు వరుసల్లో మొక్కలు 2024 జూన్ నాటికి నాటాలని ఆదేశించింది. సామాజిక బాధ్యత కింద పనులు చేపట్టేందుకు వంద కోట్లును కేటాయించాలని సూచించింది. థర్మల్ కేంద్రం నుంచి వెలువడే బూడిదను వంద శాతం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అనుమతుల్లో పేర్కొంది. ప్లాంట్ కు 10 కిలోమీటర్ల లోపు ఉండే స్థానికుల ఆరోగ్యాన్ని కాపాడుతూ ఉచిత వైద్య సేవలు అందించాలని ఆదేశించింది.మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం పవర్ ప్లాంట్ నిర్మాణంపై విచారణకు ఆదేశించింది. థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు అందడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాలపై జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి విచారణ జరుపుతున్నారు.

# రాజధాని లేని రాష్ట్రం ఎపి మాత్రమే

## పదేళ్లుగా ఎలావుందో ఇప్పుడూ అంతే

## అమరావతిని భ్రమరావతి చేసిన జగన్, బాబు

## విజయవాడ ప్రచారంలో నిప్పులు చెరిగిన షర్మిల





**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

గత ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్‌ను రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశారని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఏపీలో రాజధాని ఎక్కడో చెప్పుకోలేని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రం ఎక్కడైనా ఉంటుందా అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ పాలనపై కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. ఒక్కచాన్స్ అంటూ జగన్ సీఎం అయి ప్రజలను మోసం చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ తరపున ఆమె విజయవాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఒక్కసారి అవకాశమిస్తే అమెరికాలోని వాషింగ్టన్ డీసీని మించిన రాజధాని చేస్తానని జగన్ చెప్పారు. కానీ గెలిచాక ఏపీకి రాజధానే లేకుండా చేశాడని ఎద్దేవా చేశారు. ఏపీ అభివృద్ధి కోసం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి రాజధాని లేదు. - రాజధాని లేని రాష్ట్రం ఎక్కడా లేదు...మన రాష్ట్రానికే ఈ దుస్థితి. మనకు చేతిలో చిప్ప తప్ప ఏమి లేదు' అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి వ్యాఖ్యలు చేశారు.జగన్, చంద్రబాబు, మోదీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపట్టారు. చంద్రబాబు సిరంగపూర్ అన్నారని..త్రీడీ (గ్రాఫిక్స్ చూపించి 30 వేల ఎకరాలు తీసుకున్నారని తెలిపారు. 2015 లో మోడీ వచ్చి భూమి పూజ చేసి.. యమునా నది నుంచి మట్టి తెచ్చి ఇచ్చారని.. ఇక మనకు చివరకు మిగిలింది మట్టే అంటూ కామెంట్స్ చేశారు. ఢిల్లీని తలదన్నే రాజధాని ఉండాలని మోడీ చెప్పారని.. బాబు సింగపూర్ లాంటి రాజధాని అన్నారన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధాని అన్నారని.. అమరావతి కాస్తా చివరికి భ్రమరావతి చేశారంటూ మండిపడ్డారు. హైదరాబాద్ తానే కట్టానని చంద్రబాబు అన్నారని.. హైదరాబాద్ మించిన రాజధాని అని మళ్ళీ చెప్పారన్నారు. బాబు హయాంలో తాత్కాలిక భవనాలు తప్ప మిగిలింది ఏమి లేదన్నారు. దేశ విదేశాలు తిరిగారు తప్పా... పెట్టుబడులు రాలేదని అన్నారు. ఉద్యోగాలు లేవని.. పరిశ్రమలు లేవన్నారు. ఇక జగన్ మోహన్ రెడ్డి గెలిస్తే వాషింగ్టన్ డీసీ అన్నారని,... తర్వాత ఒక్కటి కాదు మూడు రాజధానులు అన్నారని ఎద్దేవా చేశారు. మూడు కాదు కదా ఒక్క రాజధానికి దిక్కులేదన్నారు. 10 ఏళ్ల క్రితం ఎలా ఉందో ఇప్పుడు అలానే ఉందన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని విరుచుకుపడ్డారు. రాజధానికి సహాయం చేస్తామని బీజేపీ మోసం చేస్తే... మళ్ళీ వాళ్ల కొంగు పట్టుకొని తిరుగుతున్నారన్నారు. ఎందుకు నిధులు ఇవ్వలేదని అడిగిన వాళ్ళు లేరన్నారు. మోదీ కోసం చేస్తే నిలదీసే దమ్ము లేదని.. ఈ సారి బాబుకు ఓటు వేసినా, జగన్‌కు వేసినా డ్రైనేజీలో వేసినట్లే అని తెలిపారు. మనకు రాజధాని కావాలి అంటే... కాంగ్రెస్ రావాలి. పోలవరం కట్టాలి అంటే రాజధాని రావాలి. మనకు ఈ పొత్తులు, తొత్తులు వద్దు. కాంగ్రెస్ అధికారంలో వస్తేనే రాష్ట్ర అభివృద్ధి అని షర్మిల పేర్కొన్నారు.

# రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర

## అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారు

## వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే..

## బీజేపీకి ఓటు వేస్తే హక్కును కాలరాసుకున్నట్టే

## జిఎస్టీతో ప్రజలపై మోయలేని భారం

## బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్

## గాంధీభవన్‌లో ఆవిష్కరించిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని పిసిసి చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారని అన్నారు. పదేండ్ల బీజేపీ పాలనపై గాంధీభవన్‌లో ప్రజాచార్జ్ షీట్‌ను రేవంత్ రెడ్డి విడుదల చేశారు. బీజేపీ నయవం చన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్‌ని కాంగ్రెస్ ఆవిష్కరించింది. పదేళ్ల మోసం- వందేళ్ల విధ్వంసం అంటూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి.. ఈ ఎన్నికలు రెఫరెండం.. అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి దీపాదాస్ మున్షీ, మంత్రులు కోమటిరెడ్డి, భట్టి ,పొన్నం పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. రిజర్వేషన్లు ఉండాలా.. వద్దా అనే దానికి ఈ లోక్‌సభ ఎన్నికలు రెఫరెండం అని అన్నారు. బీజేపీ ఒక్క సీటు గెలిచినా రిజర్వేషన్ల హక్కులను కాలరాస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను కొనసాగిస్తామన్నారు. రిజర్వేషన్లు ఉండాలనేవాళ్ళు కాంగ్రెస్ కి, వద్దు అనేవాళ్ళు బీజేపీకి ఓటేయాలని సూచించారు. గత పదేళ్లుగా బీజేపీ ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేసిందని సీఎం రేవంత్ ఆరోపించారు. సీఏఏ, ఆర్టికల్ 370రద్దు, రైతుల చట్టాలు ..ఇలా ప్రతిపక్షాలు వద్దని వారించినా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలనే భావాజాలంతో ఆర్ఎస్ ర్ఎస్ ఉందన్నారు. అప్పుల ఊబిలో నయా భారతాన్ని మోదీ తాకట్టు పెట్టారని సీఎం రేవంత్ ఆరోపించారు . 2014 నుంచి మోదీ ఒక్కరే 113 లక్షల కోట్ల అప్పులు చేశారని చెప్పారు. దేశం మీద 168 లక్షల కోట్లు భారం మోపారని తెలిపారు. జీఎస్టీ పేరుతో పన్నులు విధించి కేంద్రం ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. పిల్లలు వాడే పెన్సిల్ పై కూడా మోదీ జీఎస్టీ వేశారని..భక్తులమని చెప్పుకునే బీజేపీ చివరకు అగరబత్తులపై కూడా జీఎస్టీ వేసిందని విమర్శించారు. దానీ,అంబానీ,అమెజాన్ ల ఒత్తిడిలకు మోదీ సర్కార్ తలొగ్గిందని మండిపడ్డారు. మోదీ 10 సంవత్సరాలలో ప్రభుత్వం సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మేశారని ఆరోపించారు. రూ.60 ఉన్న పెట్రోల్ రేటును ఇవాళ 110కి పెంచారని .. సామాన్యులు కూడా బతకలేని విధంగా నిత్యవసర ధరలు పెంచారని ధ్వజమెత్తారు. మళ్లీ మోదీ వస్తే దేశం సర్వనాశనమేనని అన్నారు. శసంపదను బీజేపీ ధనవంతులకు దోచిపెట్టిందని మండిపడ్డారు. దేశాన్ని, సంపదను కాపాడేందుకు కాంగ్రెస్ పోరాడుతోందన్నారు. మోదీ ప్రభుత్వం పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి కేవలం 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందన్నారు. . ఢిల్లీ సరిహద్దులో లక్షల మంది రైతులు 16 నెలలు ధర్నా చేశారని ఆరోపించారు. రైతులను ఆదుకుంటామని చెప్పి 3 నల్ల చట్టాలు తెచ్చారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా.. కృష్ణా జలాల్లో వాటా వంటి అంశాలతో ఛార్జ్‌షీట్ లో పలు విషయాలను ప్రస్తావించింది.. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి అన్నారు. అలా జరగకుండా ఉండాలంటే బీజేపీకి ఓటు వెయ్యొద్దంటూ సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలు ఇస్తామని మోదీసర్కార్ మోసం చేసిందని.. కొందరి ఒత్తిళ్లకు మోదీ తలొగ్గారంటూ రేవంత్ పేర్కొన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు.. హామీ ప్రకారం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాలి.. కానీ 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్నారు.. రూ.15 పైసలు కూడా వేయలేదన్నారు. అగ్గిపె÷-టటె, అగరుబత్తిపై కూడా జీఎస్టీ విధించారు.. నయా భారతాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారంటూ సీఎం రేవంత్ రెడ్డి ÷ర్ అయ్యారు. పదేళ్లలో మోదీ రూ.113 లక్షల కోట్ల అప్పు చేశారు.. ఎల్ఐసీ సహా ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నారన్నారు.. డబుల్ ఇంజిన్ అంటూ బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని.. దేశ ఆస్తులు, సంపదను బడా వ్యాపారులకు అప్పగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# విశ్వక్‌సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి




టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే గామి సినిమాతో హిట్ కొట్టిన ఈ కుర్ర హీరో తాజాగా మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. విశ్వక్‌సేన్ ప్రధానపాత్రలో వస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి  ఈ మూవీకి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను తెలంగాణ లోక్‌సభ ఎన్నికల అనంతరం మే 17న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా టీజర్‌ను ఏప్రిల్ 27 సాయంత్రం 4.01 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విశ్వక్‌సేన్ మరోవైపు ÷ూ10లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# లవ్‌మీ చిత్రం విడుదల వాయిదా



టాలీవుడ్ యువ నటులు ఆశిష్, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'లవ్‌మీ'. 'ఇఫ్ యు డేర్' ఉపశీర్షిక. దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహిస్తున్నాడు. ఓ కుర్రాడు దెయ్యాన్ని ప్రేమించాలనుకుంటే ఎలా ఉంటుంది..ఏమవుతుందనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదట ఏప్రిల్ 27న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.




# కార్తీ సర్దార్‌కు సీక్వెల్

పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో కార్తీ హీరోగా ద్విపాత్రాభినయం చేసిన చిత్రం 'సర్దార్'. 2022లో విడుదలై సూపర్ హిట్ జాబితాలో నిలిచింది. వసూళ్ల పరంగా రూ.100 కోట్లు సాధించింది. మినరల్ వాటర్ పేరుతో విక్రయించే తాగునీటిలో ఉండే శరీరానికి హాని కలిగించే అంశాలు, వాణిజ్య పరమైన రాజకీయాలను దర్శకుడు కళ్ళకు కట్టినట్టు చూపించారు. ఇందులో హీరో కార్తీ పోలీస్ ఆఫీసర్‌గా, రా ఏజెంట్‌గా నటించి, ప్రేక్షకుల మనసులను గెలుచుకున్నారు. యాక్షన్, థ్రిల్లర్ కోణంలో సాగిన ఈ చిత్రంలో రజిషా విజయన్, రాశీఖన్నా, లైలా,చుంకీపాండే ప్రధాన పాత్ర లను పోషించగా జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం సమకూర్చారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సీక్వెల్ సర్దార్ 2 రూపొందనుంది. కార్తీజన్మదినం సందర్భంగా మే 25న ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.

# దీపక్ పరంబోల్‌తో అపర్ణాదాస్ ఏడడుగులు

'ఆదికేశవ'తో తెలుగువారికి సుపరిచితురాలైన నటి అపర్ణాదాస్. హీరో సోదరి పాత్రలో నటించి, ఇక్కడి ప్రేక్షకులను అలరించారు. తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 'మంజుమ్మెల్ బాయ్స్'తో ఇటీవల విజయాన్ని అందుకున్న మలయాళీ నటుడు దీపక్ పరంబోల్‌తో ఆమె ఏడడుగులు వేశారు. కేరళలోని గురువాయూర్ దేవాలయంలో బుధవారం ఉదయం వీరి పెళ్లి ఘనంగా జరిగింది. ఇరు కుటుంబాల పెద్దలు, సన్నిహితులు ఈ వేడుకకు హాజరయ్యారు. దీనికి సంబంధించిన ఓ ఫొటో తాజాగా నెట్టింట వైరల్‌గా మారింది. నెటిజన్లు కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. 'నాన్ ప్రకాశన్'తో నటిగా తెరంగేట్రం చేశారు అపర్ణాదాస్. 2019లో విడుదలైన 'మనోహరమ్' హీరోయిన్‌గా ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే దీపక్ పరంబోల్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారి.. పెద్దల అంగీకారంతో ఇప్పుడు పెళ్లి చేసుకున్నారు. 2023లో విడుదలైన 'డాడా' అపర్ణాదాస్ కెరీర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఆమె మలయాళంలో తెరకెక్కుతోన్న 'ఆనంద్ శ్రీబాల' కోసం వర్క్ చేస్తున్నారు.



# దేవరకొండతో ప్రశాంత్ నీల్ భేటీ

## సినిమా కోసమేనా అన్న ఊహాగానాలు

కెరీర్ పరంగా బిగ్గెస్ట్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల 'ఫ్యామిలీస్టార్'గా ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయారు. ప్రస్తుతం ఆయన దృష్టి గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్‌పైనే ఉంది. ఇదిలా ఉండగా, ఇటీవల హైదరాబాద్ వచ్చిన ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్  ఆయన్ని కలిశారు. దీంతో వీరిద్దరి కాంబోలో కొత్త ప్రాజెక్ట్ ఉండొచ్చని పలు కథనాలు చక్కర్లు కొట్టాయి. అయితే, అందులో నిజం లేదని వాళ్ల టీమ్స్ క్లారిటీ ఇచ్చాయి.'సలార్'తో గతేడాది విజయాన్ని అందుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ప్రభాస్ హీరోగా నటించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ఘన విజయాన్ని అందుకుంది. దీనికి సీక్వెల్‌గా 'సలార్ శౌర్యంగపర్వం' రూపుదిద్దుకోనుంది. ఎపిక్ యాక్షన్ మూవీగా సిద్ధం కానున్న ఈ ప్రాజెక్ట్‌లో విజయ్ దేవరకొండ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. 'సలార్ 2' చివర్లో కనిపిస్తారని.. ఆయన రోల్ సినిమాలో ఆసక్తిగా ఉండనుందని టాక్. దీనిపై టీమ్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో వీరిద్దరూ కలిసింది కొత్త సినిమా కోసం కాదని.. 'సలార్ 2' కోసమేనని పలువురు అంటున్నారు.



# పిలిచినా రాలే పిలువలేదనడమేంటి?

## అన్నభీమోజు నాగార్జునాచారి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి జి. జగదీష్ రెడ్డి, మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు బాధ్యతగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు తిరునగరు భార్గవ్ ను పలుమార్లు ఫోన్ ద్వారా సంప్రదించిన రాకుండా పిలవ లేదనడం పూర్తి అబద్ధమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి పేర్కొన్నారు. గురువారం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసిఆర్ రోడ్డు షో కార్యక్రమం విజయవంతానికి నిర్వహించిన, మిర్యాలగూడ, నల్లగొండలో పలు సమావేశాలకు రాకుండా దూరంగా ఉంటూ పిలవలేదని చెప్పడం ఫోన్ కాల్ లిస్ట్ చూస్తే తేటతెల్లమవుతుందన్నారు. అనుచరులతో పార్టీ మార్పుపై చర్చ బహిరంగ రహస్యమేనన్నారు. అవకాశవాద రాజకీయాలకు అలవాటుపడి అసత్య ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. కేసిఆర్ రోడ్ షోకు వచ్చిన జనాదరణ చూసి ఓర్వలేక అవకాశవాద ప్రచారాలు చేస్తున్నారని, కాంగ్రెస్ సలహాలతో అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. గత 8 సంవత్సరాల నుండి మిర్యాలగూడ పట్టణంలో అన్ని కార్యక్రమాలకు అనేకమంది పార్టీ కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలను దూరంగా ఉంచి, అన్ని ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్న సందర్భాలు పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు తెలుసన్నారు. పార్టీ మారుతారన్నది వాస్తవం కాదా అన్నారు. వాస్తవం కాకపోతే భార్గవ్, అనుచరులు పలుమార్లు జానారెడ్డి ఇంటి వద్ద పడి గాపులు కాసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మీ చేరికను పట్టణ కాంగ్రెస్ కమిటీ వారు వ్యతిరేకిస్తూ పత్రిక ప్రకటన ఇవ్వడం, తీర్మానాలు చేయడం, నిరాహారదీక్షలు చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. భాస్కర్ రావు సహకారంతో రెండుసార్లు మున్సిపల్ చైర్మన్ పదవులు, అనుచరులు కౌన్సిలర్ పదవులు అనుభవించడం ప్రజలకు తెలుసన్నారు. మిర్యాలగూడలో అనేకమంది ఉద్యమకారులు ప్రతిభ కలిగిన నాయకులు ఉన్నా భాస్కరరావు ప్రత్యేకతను కల్పించి రెండు కీలక పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. అధికారం కోసం పార్టీలు మారుతూ అసత్య ప్రచారాలు మాను కోవాలన్నారు. బిఆర్ఎస్ పార్టీని ఉపయోగించుకున్నారనేది ప్రజల అభిప్రాయమన్నారు. మాజీ శాసనసభ్యులు నలమోతు భాస్కర్ రావు ఎవరికి ప్రాధాన్యత ఇచ్చినారో తెలుసుకొని, ఇప్పటికైనా బిఆర్ఎస్ పటిష్టతకు కలసి రావాలసిందిగా కోరుతున్నామన్నారు. సమావేశంలో నాయకులు బాసాని గిరి, భీమ్లానాయక్, ఎస్కె జానీ, ఐల వెంకన్న, ఇస్మాయిల్, చిట్టీపోలు వెంకటేశ్వర్లు, దినేష్, ఎండి గయాస్, అంజన్రాజు, విష్ణు, సాదినేని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి లో సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి..

### గాజులరామారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సమావేశం..





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గాజులరామారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం గురువారం. గాజులరామారం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి శ్రీమతి సునీత మహేందర్ రెడ్డికుమారుడు పట్నం రినీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. 2019 లో రేవంత్ రెడ్డి గెలుపు కోసం బీఆర్ ఎస్ పార్టీ ఎన్ని ఇబ్బందులు సృష్టించినా, కాంగ్రెస్ కార్యకర్తలు తన భుజాన వేసుకొని గెలిపించారని అన్నారు. ఆదేవిదంగా ఈ ఎన్నికల్లో కూడ సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడాలన్నారు. రేవంత్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ అడ్డు పడిందని అన్నారు. మన ఎంపీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ పై, ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగిందని, ముఖ్యమంత్రి కి మల్కాజ్ గిరి పార్లమెంట్ లోని ప్రతి ప్రాంతం, బస్తీ లపై అవగాహన ఉందని అన్నారు. బస్తీ స్థాయిలో ప్రతి కార్యకర్త కాంగ్రెస్ జెండాను ప్రతి ఇంటింటికి తీసుకెళ్లి సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్దన్నోళ్ల సంజీవరెడ్డి, డివిజన్ అధ్యక్షులు లాయక్, మాజీ వార్డు మెంబెర్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు జహంగీర్ చాంద్ పాషా, రషీద్ బలరాం మధు పద్మ, పూలమ్మ, నర్సింగరావు రాజిరెడ్డి, లక్ష్మి నారాయణ రెడ్డి కల్పనా రెడ్డి, రాధిక తోసిఫ్, అహ్మద్, అజయ్, శ్యామల శ్రీలత గఫ్ఫార్, శివానందం, సంతోష్ గుప్తా సంతోష్ యాదవ్, శ్రీను గోపాల్, సుఖదేవ్ తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో నలుగురు స్నేహితులు మృతి

**వరంగల్, అక్షిత బ్యూరో :**

వర్ధన్నపేట పట్టణ శివారు ఆకేరు వాగు వంతెన వద్ద వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు ఇంటర్ విద్యార్థు లు మృతి చెందారు. వీరంతా 17 ఏళ్ల వయసు వారే. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వర్ధన్నపేటకు చెందిన పొన్నం గణేశ్, ఇల్లంద గ్రామానికి చెందిన మల్లేపాక సిద్ధు, వరుణ్ తేజ్, పొన్నాల ఆనిల్ కుమార్‌లుగా గుర్తింపు. ఒకే ద్విచక్ర వాహనంపై ఇల్లంద నుంచి వర్ధన్నపేట వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ బస్సు హనుమకొండ జిల్లాలో బుధవారం నిర్వహించిన ఎన్నికల సభకు ప్రజలను తరలించి తిరిగి ఖాళీగా వెలుతున్న క్రమంలో ఈ ఘటన జరిగినట్టు తెలిసింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా తీవ్రంగా గాయపడిన ఓ విద్యార్థి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వీరిలో గణేశ్ బుధవారం వెల్లడైన ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణుడయ్యాడు. అతను తన ముగ్గురు స్నేహితులతో కలిసి సాయంత్రం విందు చేసుకొని ఒకే ద్విచక్ర వాహనంపై తిరిగి ఇళ్లకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద తీవ్రతకు నలుగురు విద్యా ర్థులు సుమారు 50 మీటర్ల దూరంలో చెల్లాచెదురుగా ఎగిరి



పడ్డారు. వీరంతా వారి తల్లిదండ్రులకు ఒక్కరే కుమారులు. ఇల్లంద గ్రామానికి చెందిన ముగ్గురు ఒకే రోజు చనిపో వడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనా స్థలం వద్ద మలుపు ఉండటం.. రెండు వాహనా లు వేగంగా రావడంతో ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

## హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు ...

### - భువనగిరి కేసీఆర్ రోడ్ షో కు తరలిన బీఆర్ఎస్...-



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదని మాజీ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రమణారెడ్డి, మాజీ సర్పంచుల అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి లు అన్నారు. గురువారం మండలం లోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున భువనగిరిలో ఏర్పాటు చేసిన కేసీఆర్ రోడ్ షో కు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారంటీలలో ఉచిత బస్ ప్రయాణం తప్ప పూర్తిస్థాయిలో ఏ ఒక్క హామీ అమలు కాలేక పోయిందన్నారు. ప్రస్తుతం జరిగే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే మరో సారి మోసపోవడం ఖాయమన్నారు . ఈ ప్రాంత కుర్మ బిడ్డ క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, భువనగిరి గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయం అన్నారు. ఆదరించి లోక్ సభకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే స్కాములు కుంభకోణాలు తప్ప అభివృద్ధి జరగదని ,తస్మాత్ జాగ్రత్త అన్నారు. ఇచ్చిన ఏ ఒక్క గ్యారంటీ కూడా కాంగ్రెస్ అమలు చేయలేకపోయిందని చేతకాని హామీలతో ప్రజలను మోసం చేసే కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కనకయ్య గౌడ్ , మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, చల్ల శ్రీనివాస్ రెడ్డి, పలు గ్రామాల గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ మహమ్మద్ అజీమ్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

శ్రావణి అనే మహిళ హనుమకొండ చౌరస్తా నుండి షాపింగ్ కొరకు వరంగల్ కి అజీమ్ ఆటో ఎక్కి వరంగల్ చౌరస్తాలో దిగి హడావుడిలో తన బ్యాగు ఆటోలో మర్చిపోయింది వెంటనే పోలీస్ స్టేషన్ కి మహిళా వచ్చి ఆ బ్యాగ్ లో నాలుగు తులాల బంగారం నక్లెస్ మరియు 40 వేల రూపాయల నగదు ఉందని ఏడుస్తుండగా అంతలోనే ఆటో డ్రైవర్ అజీమ్ ఆ బ్యాగ్ తో స్టేషన్ కి వచ్చి బ్యాగుతో పాటు నక్లెస్ మరియు నగదు ను అప్పగించడం జరిగింది తన గొప్ప మనస్సుని మరియు నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ అజీమ్ ని సీఐ ఇంతే జార్గంజ్ మచ్చ శివకుమార్ మరియు సిబ్బంది అభినందించారు శ్రావణి తన కృతజ్ఞతలు అజీమ్ కి తెలియజేసి వెయ్యి రూపాయలు ఆటో డ్రైవర్ కి కానుకగా ఇచ్చింది సిఐ గారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అందరూ అజీమ్ లాగే నిజాయితీగా ఎవరైనా ప్రయాణికులు తమ వస్తువులు ఆటోల మర్చిపోతే తిరిగి పోలీస్ స్టేషన్లో అప్పజెప్పాలని కోరారు.

## వారంలోగా కూలీ డబ్బులు చెల్లింపు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఉపాధి హామీ కూలీలకు వారంలోగా డబ్బులు చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హామీ ఇచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ జనగామ మండలంలోని ఎర్ర గొల్లపహాడ్ గ్రామాన్ని సందర్శించగా ఉపాధిహామీ కూలీలు తమకు పోస్టల్ పేమెంట్స్ పెండింగ్ ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకురావడ ంతో తక్షణం చర్యలు తీసుకోవాలని డి ఆర్ డి ఓ మొగులప్ప ను ఆదేశించారు. అంతేగాక ఎంపీడీవో ను గ్రామాన్ని సందర్శించి కూలీలకు తెలియజెప్పాలని కలెక్టర్ ఆదేశించారు. డి ఆర్ డి ఓ, ఎంపిడిఓ లు జనగామ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ని సందర్శించి పెండింగ్ వేతనాలపై విచారించగా పోస్ట్ ఆఫీస్ అధికారులు వారం రోజుల్లో చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు డి ఆర్ డి ఓ, ఎంపీడీవో లు కలిసి గ్రామాన్ని సందర్శించి కూలీలకు కలిసి వారం రోజుల్లో పోస్ట్ ఆఫీస్ ద్వారా చెల్లిస్తామని హామీ ఇచ్చారు.



## రాయిగిరిలో ఫ్లాగ్ మార్చ్



**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతంలోని ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండగే అన్నారు. మండలంలోని రాయిగిరి గ్రామంలో యాదాద్రి భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుటకై ప్రతి ఒక్కరు సహకరించా లన్నారు. ప్రతి ఒక్క ఓటు దేశం ప్రగతికి దోహదపడతాయన్నారు. డిసిపి రాజేష్ చంద్ర మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. దేశ విద్రోహ, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే చట్టపరంగా శిక్షిస్తామన్నారు. ప్రజల రక్షణ కోసం, ప్రతి ఒక్కరిలో చైతన్యం కోసం, మనోధైర్యం కోసం పోలీసు వ్యవస్థ పని చేస్తుందన్న నమ్మకం కలిగించడం కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించమన్నారు. ఎవరైనా ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే విజిల్ యాప్ ద్వారా కూడా నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సందేహాలు, ఫిర్యాదుల కోసం నేరుగా మమ్మల్ని సంప్రదించవచ్చు అన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో అపరిచిత వ్యక్తుల, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ పోలీస్ కవత్తులో ఆర్డిఓ పి. అమరేందర్, అడిషనల్ డీసీపీ, ఏసీపి, సీఐలు, ఎస్సైలు, ఎక్స్చేంజ్, స్థానిక పోలీసులు, పారా మిలిటరీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.


## ఎన్నికల చెక్ పోస్టును తనిఖీ చేసిన జనగాం డీసీపీ సీతారాం

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీల కోసం వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రాయపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టాపురం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్ పోస్ట్ ను గురువారం నాడు జనగాం డిసిపి సీతారాం ఆకస్మికంగా తనిఖీ చేసారు. చెక్ పోస్ట్ సిబ్బందికి తగు సూచనలు చేసి వాహనాల తనిఖీ సమయంలో వాహనదారులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాయపర్తి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వడ్డె సందీప్ రాయపర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## కాంగ్రెస్ లో చేరిన వరంగల్ మేయర్



వార్త 8లో




www.aakshitha.com
People's voice
# అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 26 ఏప్రిల్ 2024 | పేజీలు : 8


# ఓటుతోనే ప్రజాస్వామ్య చైతన్యం



●ఓటర్లకు అవగాహనపై సిబిసి ఫోటో ప్రదర్శన

●ప్రలోభ రహితంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

●జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

ప్రతి ఓటరు నిజాయితీతో ఓటు వేయడం ద్వారా చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి ఊతం ఇవ్వాలని నల్గొండ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంపు దిశగా ఓటర్లకు అవగాహన కల్పించే నిమిత్తం కేంద్ర సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ కు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి) ఆధ్వర్యంలో నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన (3) రోజుల ఛాయా చిత్ర ప్రదర్శన ( ఫోటో ఎగ్జిబిషన్ )ను ఆమె గురువారం ప్రారంభించారు.



వార్త 2లో



## పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల వసతులు ఉండాలి

వార్త 8లో



## బిఆర్ఎస్ పార్టీ నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

వార్త 8లో



## ట్రాంకో నిమోనియా వ్యాపించకుండా నిర్మూలన వాక్సిన్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

ట్రాంకో నిమోనియా వ్యాధి వ్యాపించకుండా నిర్మూలన వాక్సిన్ ఉందని, అదేవిధంగా ఈ వ్యాధితో ప్రాణాపాయంలో ఉన్న వృద్ధురాలిని చికిత్సతో ప్రాణాలు కాపాడామని యశోద సీనియర్ వైద్యులు, కన్సల్టెంట్ డాక్టర్ జి. కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎస్వి గార్డెన్స్ లో చికిత్స పొందిన మిర్యాలగూడ డివిజన్ లోని మంగల్ దుబ్బతండాకు చెందిన వృద్ధురాలు బానోతు లక్ష్మిని విలేఖరుల సమావేశంలో ఆమె ఊపిరి ఆడని ఆమె డైబెటీస్-2, బిపి, జ్వరం, దగ్గు, ఆయాసంతోతో బాధ పడుతున్న...మిగతా 2లో

# భువనగిరి కోటపై ఎగిరేది మూడు రంగుల జెండానే

- మండుటెండను సైతం లెక్కచేయని కాంగ్రెస్ నాయకులు
- ఎమ్మెల్యే ఎలక్షన్ 68000 వేల మెజార్టీతో వేముల వీరేశంను గెలిపించారు. మీకు ఏమిచ్చినా తక్కువే
- రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా మారుస్తా



వార్త 3లో

## సాధారణ పరిశీలకులకు పుష్పగుచ్ఛం అందజేసిన కలెక్టర్



వార్త 2లో



## స్నేహితుడి కుమార్తె పెళ్లికి కానుక

వార్త 8లో

# ఓటుతోనే ప్రజాస్వామ్య చైతన్యం




## ఓటర్లకు అవగాహనపై సిబిసి ఫోటో ప్రదర్శన

## ప్రలోభ రహితంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

## జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రతి ఓటరు నిజాయితీతో ఓటు వేయడం ద్వారా చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి ఊతం ఇవ్వాలని నల్గొండ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంపు దిశగా ఓటర్లకు అవగాహన కల్పించే నిమిత్తం కేంద్ర సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ కు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి) ఆధ్వర్యంలో నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో




ఏర్పాటుచేసిన (3) రోజుల ఛాయా చిత్ర ప్రదర్శన ( ఫోటో ఎగ్జిబిషన్ )ను ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసామ్య మహో త్సవం వంటి ప్రస్తుత ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛ గా, పారదర్శకంగా నిర్వహించడంలో ఓటర్లు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మన ప్రజాస్వామ్యం ఉందని, ప్రజాస్వామ్యం పరిడవిల్లేందుకు అందరికీ ఉపయు క్తమయ్యే ప్రజాస్వామ్యానికై ఓటు వేయవలసిన బాధ్యత ఉందని అన్నారు. ప్రత్యేకించి విద్యార్థులు పోలింగ్ రోజున సమయాన్ని వృధా చేయకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలని కోరారు. మంచి వ్యక్తిని నేతగా ఎన్నుకోవడం ద్వారా మంచి విద్య, వైద్యం వంటివి మంచి పాలసీలు రావడానికి అవకాశం ఉందని, అంతేకాక రాబోయే తరాలకు మంచి జరుగుతుందని, అందువల్ల అం దరూ ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎలాంటి పాలసీలు కావాలో, ఎలాంటి వ్యక్తి కావాలో ఆలోచించి నిర్ణయం తీసుకొని ఓటు వేయాలని అన్నారు. నల్గొండ జిల్లాలో ఓటర్లలో అవగాహన కోసం వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, అందులో భాగంగానే కేంద్ర ప్రసార మంత్రిత్వ శాఖకు అనుబంధంగా పనిచేస్తున్న సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశామని, ఇదివరకే జిల్లా




కలెక్టర్ కార్యాలయంతో పాటు, క్లాక్ టవర్, ఇతర ముఖ్యమైన కూడళ్ల వద్ద ఓటరు చైతన్యంపై మోడళ్లు, హెూర్డింగ్ లు, ఫ్లెక్సీల వంటివి ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ఓటర్లు వడదెబ్బకు గురికాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీటితోపాటు, నీడ, ఓ ఆర్ ఎస్ పాకెట్ల వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఎన్నికల నిర్వహ ణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటు న్నామని ఆమె వివరించారు. లోకసభ ఎన్నికలలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రలోభ రహితంగా ఎన్నికలు నిర్వహణకు సహకరించే బాధ్యత ఓటర్లదే నన్నారు. ఓటర్లు మొట్టమొదట తమ పోలింగ్ కేంద్రం ఎక్కడున్నది కచ్చితంగా తెలుసుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రం వివరాలు తెలుసుకునేందుకు ఈసిఐ పోర్టల్ సహా మొబైల్ యాప్ వంటి పలు మార్గాలున్నాయని చెప్పారు. ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం ఎన్నికల సంఘం జారీచేసిన గుర్తింపు (ఎపిక్) కార్డు లేదా ఈసిఐ అనుమతించిన 12 రకాల గుర్తింపు కార్డులలో దేనితోనైనా పోలింగ్ కేంద్రానికి వెళ్లవచ్చునని చెప్పారు. ప్రస్తుత వేసవిలో రాష్ట్రవ్యాప్తంగా వడగాలుల ప్రభావం ఉన్నప్పటికీ ఎన్నికల సంఘం తగు ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. కాబట్టి వేసవి ఉష్ణోగ్రతల కారణంతో ఓటు వేయకుండా ఉండవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కాగా ఓటరు చైతన్యంలో భాగంగా సిబిసి ఈ ఫోటో ప్రదర్శన ప్రారంభించింది. ఇందులో 1951 నుంచి ప్రారంభమైన భారత ఎన్నికల చరిత్రను వీక్షకుల కళ్లకు కడుతుంది. అలాగే పోలింగ్ ప్రక్రియలో భాగమైన భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) మొబైల యాప్ లు నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వరకూ అన్ని అంశాలనూ ఈ ప్రదర్శనలో సమగ్ర ంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు ఓటరు చైతన్యం పై స్వయంగా రచించి రూపొందించిన పాటను పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, సీబీసీ జిల్లా క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కొండలరావు, ఐకేపీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అరుణ్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్, బోధన సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సాధారణ పరిశీలకులకు పుష్పగుచ్చం అందజేసిన కలెక్టర్





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ (2010) ఐఏఎస్ బ్యాచ్ అధికారి గురువారం జిల్లాకు వచ్చారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తన చాంబర్లో పుష్పగుచ్చం అందజేసి సాధారణ పరిశీలకులకు స్వాగతం పలికారు.ఎన్నికల సాధా రణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ లోక సభ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు జిల్లాలోనే ఉండి ఎన్నికల నిర్వహణను పరిశీలిస్తారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్, నల్గొండ లోక సభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారితో కలిసి రిటర్నింగ్ అధికారి గదిలో లోక సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లాకు నియమితులైన పోలీస్ పరిశీలకులు అమోఘ్ జీవన్ గాంకర్, ఐపిఎస్ ( 2011) బ్యాచ్ అధికారి కి జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకగా,అనంతరం వీరు లోకసభ ఎన్నికల నిర్వహణపై చర్చించారు. జిల్లా ఎస్పీ చందన దీప్తి సాధారణ పరిశీలకులకు పుష్పగుచం అందజేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ట్రాంకో నిమోనియా వ్యాపించకుండా నిర్మూలన వాక్సిన్

(మొదటి పేజీ తరువాయి)

స్థితిలో యశోద ఆసుపత్రికి రాగా వైద్య బృందం ఛాలెంజ్ తీసుకుని ఆమె ప్రాణాలు కాపాడ గలిగారని అన్నారు. కొంతమందిలో ఈ వ్యాధి తేలికపాటి, మరికొంత మందిలో తీవ్రంగా ఉండవచ్చని ఆయన అన్నారు. ఈ వ్యాధిని సకాలంలో గుర్తించి వెంటనే చికిత్స అందించకుంటే ప్రాణాంతకం కావచ్చని ఆయన అన్నారు. ఈ వ్యాధి నిర్మూలనకు తక్కువ ధరపై వాక్సిన్ లు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, సంవత్సరానికో సారి చేయించుకుంటే కొంత మేర నివారించవచ్చని పేర్కొన్నారు. అత్యఆధునిక వైద్య చికిత్స ఈ వ్యాధిగ్రస్థులకు అందించి అంతర్జాతీయ స్థాయికి యశోద ఆసుపత్రి చేరుకుందని ఆయన అన్నారు. సమావేశంలో ఆసుపత్రి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ చిదుర, స్థానిక డాక్టర్లు గిరిప్రసాద్, బాలాజీలున్నారు.

# భువనగిరి కోటపై ఎగిరేది మూడు రంగుల జెండానే









- మండుటెండను సైతం లెక్కచేయని కాంగ్రెస్ నాయకులు
- ఎమ్మెల్యే ఎలక్షన్ 68000 వేల మెజార్టీతో వేముల వీరేశం ను గెలిపించారు. మీకు ఏమిచ్చినా తక్కువే
- రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా మారుస్తా
- రామన్నపేట అంటేనే ఒక బ్రాండ్
- మీ ర్యాలీ చుస్తే నాకు గుండె ధైర్యం పెరిగింది
- భువనగిరిలో మూడోసారి కాంగ్రెస్ జెండా ఎగురుతోంది
- రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా మారుస్తాం
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి గడ్డపై మూడోసారి కాంగ్రెస్ జెండా ఎగురుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గంటపదంగా చెప్పారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి లతో కలిసి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత పదేళ్లలో కేసీఆర్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని మండిపడ్డారు.కేసీఆర్ కుటుంబం చేసిన పాపాలకు జైలు జీవితం తప్పదు అన్నారు.ఆయన కూతురు వచ్చే బతుకమ్మను జైల్లోనే నిర్వహించుకోవాలన్నారు.తెలంగాణ ఇచ్చిన పార్టీ పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నామని కేంద్రంలో అధికారంలోకి వస్తే తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుకోవచ్చు అన్నారు. ఈ నియోజకవర్గంలో కొంతమంది గుంట నక్కలు మోసం చేశారని వారికి తగిన బుద్ధి చెప్పిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో రామన్నపేట మండలం నుంచి అత్యధిక మెజారిటీ రావాలని కోరారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రామన్న పేటను నియోజకవర్గ కేంద్రంగా మార్చుకునే ందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.రామన్నపేట రైల్వే స్టేషన్ లో ప్రతి ఒక్క రైలు ఆగేవిధంగా పోరాడుతానన్నారు.అదేవిధంగా 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తానని, భువనగిరి నుంచి చిట్యాల లకు నాలుగు లైన్ల రోడ్డు మంజూరు చేపించి వేపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ రామన్నపేట యం.పి.పి పూస బాలమణి, జెడ్పీటీసీ పున్న లక్ష్మి-జగన్ మోహన్, మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి, కునూరి సాయికుమార్ గౌడ్, పూస బాలకృష్ణ, మందడి రవీందర్ రెడ్డి, జెల్లా వెంకటేశం, జినుకుల ప్రభాకర్, గుత్తా నర్సింహారెడ్డి,ఎండి రెహాన్, మందడి ఉదయ్ రెడ్డి,మేడి రవిచంద్ర, నంద్యాల బిక్షం రెడ్డి, కొండ బుచ్చిబాబు గౌడ్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గంగుల కృష్ణారెడ్డి, నల్ల వెంకట్ రెడ్డి,ఎండి జెమురుద్దీన్, గాదే శోభారాణి,వనం చంద్రశేఖర్, రాయిని రమేష్, అకవరపు మధుబాబు,ఎర్ర శేఖర్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, కోట సుధాకర్, కక్కిరేణి విజయ్,గోగు సత్తయ్య,సాల్వేర్ లింగం ,ఆవుల నర్సింహా, సాల్వేర్ ప్రవీణ్ కుమార్,నోముల ప్రవీణ్, పలుగుల మల్లేశం, కొండ శేఖర్ గౌడ్,ఏటేల్లి పరమేష్, నోముల విష్ణు,మోటే రమేష్, బత్తుల నవిన్ ,చుక్క శివకుమార్,పల్లపు రవి, గొలుసుల ప్రసాద్, నరాపాక అశోక్, చల్ల బుక్షం యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు సంతాపం, సానుభూతిని తెలియజేసిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ అక్షిత ప్రతినిధి**

జాతీయ రహదారి పై కోదాడ బైపాస్ సమీపంలో దుర్గాపురం స్టేజీ వద్ద ఈరోజు తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 6గురు మృతి చెందగా, 4గురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సంతాపం, సానుభూతి తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయ పడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను కోరారు. రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కుటుంబం భార్యా భర్తలు చనిపోవడం జరిగిందని ఆ ఘటన మరువక ముందే ఈరోజు ఈ ఘటన జరిగి 6గురు మరణించడం చాలా భాదాకరమన్నారు

## కోదాడలో ట్రామా సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా కోదాడలో ట్రామా సెంటర్ ఏర్పాటు అత్యవసరమని, దీని ఏర్పాటుకు కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.ఈ విష యాన్ని గతంలో కోదాడలో వంద పడకల హాస్పిటల్ శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ట్రామా సెంటర్ మంజూరుకు కృషి చేస్తామన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని చేవెళ్ళ ఎంపీగా గెలిపించుకుందాం గెలిపించుకుందాం.. కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్

: శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి... శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హాఫీస్ పేట్ గంగారం, శాంతినగర్, హుడా కాలనీ లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాదయాత్ర లో బాగంగా ఇంటింటి ప్రచారం చేస్తూ కమలం పువ్వు కి వోట్ వేసి పెద్ద మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అందరు నరేంద్ర మోడీకి అండగా నిలవాలి అని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు నేరుగా తెలుసుకున్నారు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలని ఎత్తి చూపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాంటెస్టెడ్ రవి కుమార్ యాదవ్ తో పాటు బీజేపీ నాయకులు నాగులు గౌడ్ , మహేష్ యాదవ్, వినోద్ రావ్, అనంత్ రెడ్డి, అజీత్ కుమార్, దేవల్ యాదవ, లక్ష్మణ్ గౌడ్, మాణిక్ రావ్, వినయ, రామ్ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, రాజు, జితేందర్ తదితరులు పాల్గొన్నారు..



# బౌరంపేట్‌లో నిమ్మలవాని కుంట బఫర్‌లో అనుమతి లేని భవన నిర్మాణం...

## నిమ్మల వాని కుంటలో భవన నిర్మాణం జరుగుతున్న జాడ లేని ఇరిగేషన్.రెవెన్యూ మున్సిపాలిటీ అధికారులు..

## ఈ తత్తంగమంతా రెవెన్యూ ఇరిగేషన్.తెలిసే జరుగుతుందా.

## అటువైపు చూడని అధికారులు.?





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

రింగ్ రోడ్డు పుణ్యమాని చెరువుల కుంటల పైన టార్గెట్ గా చేసుకొని రెచ్చిపోతున్న ఖబ్జాదారులు. బౌరంపేట్ లో నిమ్మలవాని కుంటలో భవన నిర్మాణం పనులు జరుగుతున్న అటువైపు చూడకపోవడం గమనార్హం..?రెవెన్యూ ఇరిగేషన్ అధికారులపై.స్థానికులు. విమర్శిస్తున్నారు.కుంటలు చెరువు శిఖం భూమిని కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తే ప్రకృతికి మనుషులకు జరిగే నష్టం అంతా ఇంత కాదు చెరువు శిఖం భూములలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీ చేసింది సర్కారు యంత్రాంగం నిర్లక్ష్యంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు క్రమక్రమంగా చెరువులను.పూడుస్తూ అక్రమ దందాను.కొనసాగిస్తున్నారు. అంతరించి పోతున్న చెరువులు కుంటలు కాపాడేదెవరు.రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యానికి. కనుమరుగై పోతున్న. కుంటలు.దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో.బౌరంపేట్ నిమ్మలవాని కుంట బఫర్ లో సర్వేనెంబర్ 660.ఈ కుంట విస్తరణ ఒక్క ఎకరా.19 గుంటలు బఫర్ లోపల పనులు జరుగుతున్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని వినికిడి.నిర్మాణదారులతో మూడు కులతో సరిపెడుతున్నట్లని చర్చించుకుంటున్నారు ఇంత జరుగుతున్న చర్యలు చేపట్టకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.ఇదే విషయంపై గండి మైసమ్మ మండల తాసిల్దార్. సయ్యద్ అబ్దుల్ మతిన్. కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో ఆర్ ఐ భారతి అందుబాటులో ఉండడంతో నిమ్మల వాని కుంట పై మీడియా. వివరణ : కోరగా. భవన నిర్మాణం జరుగుతున్నది వాస్తవమే కొద్దిగా బఫర్లో వచ్చేటట్లుగా ఉందని అనిపిస్తుంది సర్వేర్ ఇరిగేషన్ వాళ్ళ జాయింట్ యాక్షన్ టీం తో పరిశీలన చేసి చర్యలు. తీసుకుంటాం అన్నారు.కుంటలలో కబ్జాలను అడ్డుకొని కుంటలను రక్షించవలసిందిగా.ప్రజలు కోరుతున్నారు..

# గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ గా మాంజలి హనుమంతు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

. గురు వారం రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ గా మాంజలి హనుమంతు ను నియమించటం జరిగింది. శేరిలింగంపల్లి ఇంచార్జి శ్రీ జగదీశ్వర్ గౌడ్ చేవెళ్ల పార్లమెంటరీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి , పల్లపు సురేందర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమక్షంలో మాంజలి హనుమంతు మాట్లడుతూ కార్యకర్తలతో కలసి కాంగ్రెస్ పార్టీ ని ఎంపీ అభ్యర్థి ని గెలిపించుకుంటామని దానికి డివిజన్ కార్యకర్తల కృషి అవసరం అని వారితో కలిసి పని చేసి పార్టీకి మరింత వన్నె తెస్తామని ఈ సంధర్భంగా అయన తెలిపారు.

# నల్గొండ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్రెడ్డికి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ మద్దతు

## ఎఐఎఫ్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితుల దృష్ట్యా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దానిలో భాగంగానే రాష్ట్ర కమిటీ సూచన మేరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బాధ్యులు గురువారం నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్రెడ్డి గెలుపు కాంక్షిస్తూ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి. పరంగిరాము కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ ప్రస్తుతం రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపైన ఉందని అదేవిధంగా ప్రతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గ్యారెంటీల పథకాలతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను రూపొందించిందని దీని ద్వారా అట్టడుగు వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని ఈసందర్భంగా వారన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని దేశంలోనే అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేద్దామని, దీనికి అన్ని రకాల వర్గాల నుండి సంఘాల నుండి మద్దతు దినదినం పెరుగుతూ వస్తుందని ప్రతి ఒక్కరు అత్యధిక మెజార్టీ కొరకు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అనుబంధం ట్రేడ్ యూనియన్ జిల్లా కన్వీనర్. ఎండి జలీల్ బాబా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు. చెన్నబోయిన నర్సమ్మ, మండల నాయకులు పద్మ, కాశబోయిన ప్రసాద్, వల్లపుదాస్ నాగయ్య, మరియు యువజన నాయకులు కూరపాటి మహేష్, కాంగ్రెస్ నాయకులు. పొదిల శ్రీనివాస్, ఇరుగు మధు, తలకొప్పుల సైదులు, కందుల నరసింహారెడ్డి పాల్గొన్నారు.



# ఐటీ హబ్ ఏర్పాటు చేయడమే లక్ష్యం

## పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బుర్ర నర్సయ్య గౌడ్



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

భువనగిరి జిల్లా కేంద్రంలో ఐటి హబ్ ఏర్పాటు చేయడమే తన లక్ష్య మని భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బుర్ర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం స్థానిక రామన్నపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిబద్ధతో పనిచేస్తానని ఆశీర్వదించి హక్కున చేర్చుకోవాలని కోరారు. దేశాభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యమవుతుందని ఆర్థిక వ్యవస్థను మెరుగు పర చిన్న ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో ఇండస్ట్రియల్ కారిడర్ తేవడంతోపాటుగా రాచకొండను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమ కాలంలో డాక్టరు డాక్టర్ వృత్తిని వదులుకొని ప్రజాక్షేత్రంలో అందరి సమస్యల పరిష్కార దిశగా పోరాటం చేశానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి మల్లేశం ,తాడూరు శ్రీనివాస్, కనగంటి వెంకటాచారి, డోగిపర్తి సుభాష్, నకరికంటి మొగులయ్య, మల్లేశం, పల్లపు దుర్గయ్య, దావునూరి వెంకటేశం, కొమ్ము యాదయ్య, వనం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు,విధానాలకు వ్యతిరేకంగా 138 వ మేడే జరుపండి : ఇఫ్టూ

ఖమ్మం/అక్షిత బ్యూరో :

భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఇఫ్టూ ప్రధాన కార్యదర్శి జి రామయ్య పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గము పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాల్లో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ మార్చివేసి మిగతా 15 చట్టాలను అడ్రస్ లేకుండాచేశారు. ఈ 4 లేబర్ కోడ్ లను కార్మిక సమ్మె పై అనేక ఆంక్షలు మరియు 8 గంటలకన్నా అధిక గంటలు పని చేయించుకోవచ్చనే నిబంధన ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వంటి కార్మిక వ్యతిరేక విధానాలను ఈ నాలుగు లేబర్ కోడ్స్ పొందుపరిచారు. 8 గంటల పని స్థానంలో 12 గంటలు పని చేయొచ్చనే నిబంధనతీసుకొచ్చిన తర్వాత అడ్డు అదుపు లేకుండా కార్మిక వర్గాన్ని దోచుకోవడానికి అవకాశం. 8 గంటల పని నిబంధన ఉన్ననాడు కూడా యాజమాన్యం అధిక గంటలు పని చేయించిన చరిత్ర ఉంది. సెలవులకు కూడా నోచుకోని దయనీయ స్థితి కార్మిక వర్గానికి ఏర్పడబోతుందన్నారు. ఒకపక్క రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చి భూమి నుండి రైతుని వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు భవిష్యత్తులో రైతుని మ్యూజియంలో చూసే పరిస్థితి రాబోతుందని



ఆవేదన వ్యక్తంచేశారు. 138,వ మేడే కార్మిక వర్గానికి చరిత్ర కలిగిననెల ఆనెలలోనే పార్లమెంట్ ఎన్నికలు వస్తా ఉన్నాయి. కార్మిక వర్గం హక్కులు పనిగంటలు చట్ట సవరణలు దృష్టిలో పెట్టుకొని మేలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి అవుల అశోక్ ఎలదండి బాబు జిల్లా నాయకులు సి వై పుల్లయ్య పి రామదాస్ పుల్లయ్య పుల్లారావు పి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపించాలి

## పార్టీలో చేరికలతో పాత కార్యకర్తలు నిరాశ చెందవద్దు

రాయపర్తి అక్షిత ప్రతినిధి



గ్రామ పార్టీ అధ్యక్షుల పాత్ర గ్రామాలలో చాలా కీలకమైనదాని స్థానిక సంస్థల ఎలక్షన్లు రాబోతున్న తరుణంలో గ్రామాలలో పార్టీని మరింత పటిష్ట పరుస్తూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యకు అత్యధిక మెజార్టీని అందించాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గురువారం రోజు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె పార్టీ నాయకులకు సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతీ కార్యకర్త ఒక్క సైనికుడిగా పని చేయాలని పార్టీలో కొత్త వారి చేరికల వల్ల పాత వారికి ఎలాంటి ఇబ్బంది ఉండదని పార్టీ కోసం పనిచేసిన వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలకు తెలియజేశారు. పాత కార్యకర్తలు గుర్తింపు లేదని నిరాశ చెందవద్దని కష్టపడినా ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని ఆమె అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్న నేరుగా నా వద్దకు వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలనిఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మరియు ఇప్పుడు ఇచ్చిన హామీల గురించి అందరికీ వివరించి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయించాలని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని నియోజక వర్గాలకంటే అత్యధిక మెజారిటీ తీసుకురావాలని గ్రామ పార్టీ అధ్యక్షులను కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్ పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు మండల మహిళా అధ్యక్షురాలు ఉగ మునిత పార్టీ సీనియర్ నాయకులు మరియు మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు .



# ఆస్థి పన్ను మదింపు వ్యవహారంలో జరిగిన అక్రమాల పై విచారణ జరిపించాలని వినతి....

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :




ఆస్థి పన్ను మదింపు వ్యవహారం లో జరిగిన అక్రమాల పై విచారణ జరిపించాలని కోరుతూ సీపీఐ ఎం పార్టీ కార్యదర్శి శోభన్, కమిటీ మెంబర్ కొంగరి కృష్ణ లు జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ కు వినతి పత్రం అందజేశారు. సర్కిల్ 20 పరిధిలో డైమండ్ హిల్స్ మెయిన్ రోడ్ మీద గల ఓం మార్బుల్ లార్డ్స్ ఫర్నిచర్, కార్లంజ్, హ్యుందాయ్ షోరూం, ఉడిపి హొటల్, హాల్సబ హొటల్ మరియు ఇతర వాణిజ్య సంస్థల యొక్క ఆస్థి మదింపులో అక్రమాలు జరిగాయి. ఉదాహరణకు లార్డ్స్ ఫర్నిచర్ వ్యాపారం సంస్థ సముదాయం దాదాపు 6000 ఎస్ ఎఫ్ టి పరిధిలో లో నడుస్తుంది, కానీ కేవలం 500 ఎస్ ఎఫ్ టి కి మాత్రమే పన్ను విధించారు. ఇలాంటివి ఇంకా ఎన్నో ఉన్నాయి. ఇలాంటి అక్రమాల వల్ల జి. హెచ్. ఎం సి కి రావలసిన కోట్ల రూపాయలు వ్యాపార సంస్థలు ఎగ్గొడుతున్నాయని పేర్కొన్నారు. డైమండ్ హిల్స్ లో నిర్మాణమైన వాణిజ్య సంస్థలు ప్రతిదీ అక్రమ నిర్మాణాలే. పన్ను వసూళ్లు కూడా సక్రమంగా లేవు దయచేసి ఇట్టి విషయం పై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

# రామిశెట్టి మనోహర్ నాయుడును పరామర్శించిన మేళం శ్రీనివాస్ యాదవ్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లాకు చెందిన యువ నాయకుడు ఎన్ఎస్ యు ఐ యువజన కాంగ్రెస్ లో రెండు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించి ఆకస్మికంగా అనారోగ్యానికి గురైన రామిశెట్టి మనోహర్ నాయుడు ను మేళం శ్రీనివాస్ యాదవ్ హైద్రాబాద్ వెళ్ళి పరామర్శించారు. త్వరితగతిన కోలుకోవాలని పార్టీకి నీలాగా నిస్వార్థంగా పనిచేసే యువకుల అవసరం ఎంతైనా ఉందని మనోధైర్యాన్ని ఇచ్చారు. బిసి లకు సీట్లు ఇవ్వకపోయినా పర్వాలేదు ఓపిక పట్టగలం. కనీసం కష్టపడి పని చేసే వారికి కనీస పరామర్శ అవసరం అన్నారు. మనోహర్ నాయకుడు కాంగ్రెస్ పార్టీపై ఉన్న అభిమానంతో ఆ పరిస్థితిలో హస్తం గుర్తుకు ఓటు వేయమని చెప్పడం మనసును కలిసి వేసిందన్నారు. జిల్లాలో ఉన్న నాయకులు కార్యకర్తలను వారిని వారి వారి అవసరాల కోసం వినియోగించుకుంటూ కష్టకాలంలో అండగా ఉండకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి క్రియాశీలకంగా పని చేసేవారు కరువు అవుతారని తెలియజేశారు.





# బిడ్డ కు చెవులు కుట్టించే ముచ్చట తీరకముందే తెల్లవారిన బతుకులు

కోదాడ పట్టణ శివార్లలో ఘోర రోడ్డు ప్రమాదం

లారీని ఢీ కొట్టిన ఎర్టిగా కారు

ప్రమాదంలో ఆరుగురు స్పాట్ డెడ్

మరో నలుగురికి గాయాలు

హైదరాబాదు నుండి విజయవాడ గుణదల లో పాప కు చెవులు కుట్టించేందు వెళుతుండగా ఘోర ప్రమాదంమృతులంతా ఒకే కుటుంబం వారే












కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ పట్టణ శివార్లలోని శ్రీరంగాపురం వద్ద గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ




ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ మండలం చిమిరాలకు చెందిన శ్రీకాంత్ గత పది ఏళ్లుగా హైదరాబాదులో కార్ డ్రైవర్ గా పని చేస్తూ జీవనం గడుపుతున్నాడు అతనికి భార్య నాగమణి ఇద్దరు పిల్లలు లాస్య, లావణ్య ఉన్నారు. కాగా లాస్య కు విజయవాడ గుణదల లో చెవులు కుట్టించే వేడుకకు హైదరాబాద్ నుండి శ్రీకాంత్ కుటుంబంతో పాటు బంధువులు మాణిక్యమ్మ ,చందర్రావు కృష్ణంరాజు స్వర్ణ పిల్లలు కౌశిక్, కార్తీక్ బయలుదేరారు. మొత్తం పదిమంది కారులో విజయవాడకు వెళుతుండగా కోదాడ పట్టణ శివారులోని శ్రీరంగాపురం వద్ద ఆగి ఉన్న లారీని కారు ఢీ కొట్టింది ఈ ఘటనలో శ్రీకాంత్ అతని కుమార్తె లాస్య , మామ చందర్రావు, అత్త మాణిక్యమ్మ, బావమరిది కృష్ణంరాజు అతని భార్య స్వర్ణకుమారి అక్కడికక్కడే మృతి చెందారు కాగా మృతుడు శ్రీకాంత్ భార్య నాగమణి అతని కుమార్తె లావణ్య తోపాటు బంధువుల పిల్లలు కార్తిక్ ,కౌశిక్ లు తీవ్రంగా గాయపడ్డారు. కాగా గాయపడ్డ వారిని మృతులను పోలీసులు కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రులకు తక్షణ చికిత్స అందిస్తున్నారు.కాగా

మిన్నంటిన రోదనలు... మృతుడు శ్రీకాంత్ స్వగ్రామం చిమిర్యాల నుండి బంధువులు పెద్ద ఎత్తున కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు బంధువుల రోదనలు వైద్యశాలలో మిన్నంటాయి. వేడుక ముచ్చట తీరకముందే తెల్లవారక ముందే బతుకులు గాలిలో కలిసిపోవడంతో బంధువులు కన్నీరు మున్నీరవుతున్న తీరు పలువురు నీ కంటతడి పెట్టింది పోస్టుమార్టంకు ఓ ఆటోలో తెచ్చిన విగత జీవులుగా ఉన్న ఆరు శవాలను చూసి పలువురు ఉద్వేగానికి లోనయ్యారు మృతుడు శ్రీకాంత్ అత్తమామలు బావమరిది ప్రస్తుతం హైదరాబాదులో స్థిరపడగా వారి స్వగ్రామం ఖమ్మం జిల్లా గోవిందపురం అని తెలిపారు.



## ఖమ్మం ఎంపి స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా మహ్మద్ రసూల్ నామినేషన్



ఖమ్మం/ అక్షిత బ్యూరో :

లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని 17-ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన రైతు బిడ్డ గ్రామీణ వైధ్యుడు మహ్మద్ రసూల్ స్వతంత్ర అభ్యర్థిని గా గురువారం నామినేషన్ ను దాఖలు చేశారు.ఈరోజుల్లో సామాన్యులు చట్టసభలలో పోటీ చేసేందుకు గెలిచేందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు.ప్రధాన రాజకీయ పార్టీలు ప్రధాన అభ్యర్దులుగా కాంట్రాక్టర్లను వ్యాపార వేత్తలను ఎంపిక చేసి ఓటర్ల కు ఏర వేసి గెలుస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.గెలుపోటములతో సంభందం లేదని ఖమ్మం ఎంపి బరిలో ఉన్నానని ఎస్సీ ఎస్టీ బీసి మైనార్టీల ఓట్లు పడతాయని అశాభావం వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి అక్షిత ప్రతినిధి



మండలంలోని మైలారం, రాయపర్తి రాగన్న గూడెం గ్రామాల్లో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పలుకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం మద్దతు ధరలకు విక్రయించాలని రైతులెవ్వరు దళారులను ఆశ్రయించి తక్కువ ధరలకు అమ్ముకోవద్దని సూచించారు. పంద్రాగస్టు వరకు రైతుల రుణమాఫీ చేసి తీరుతామని జన జాతర సభలో సిఎం రేవంత్ రెడ్డి అన్న మాటలను ఆమె గుర్తు చేస్తూ రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చిన నేరుగా నా దృష్టికి తీసుకువాలని ఆమె సూచించారు.గత కొన్ని రోజుల నుండి ఎండలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ రైతులకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం గణేష్ కుంట తండాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యు నాయక్ రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

తాండూరు అక్షిత ప్రతినిధి..

తాండూరు లో అయ్యప్ప నగర్ లో భేరి అనూష – బేరి ప్రశాంత్ యాదవ్ దంపతుల కుమారుడు చిరంజీవి బేరి నిహాల్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పాల్గొని చిరంజీవి బేరి నిహాల్ యాదవ్ ని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విజయాలను సాధించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, గ్రామాన, రాష్ట్రాన, దేశాన నీ ఉనికిని చాటుకోవాలని భేరి వంశానికి చక్కని పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి రామచంద్రయ్య యాదవ్, ఆంజనేయులు యాదవ్ ,సత్యనారాయణ యాదవ్, మాణిక్యం యాదవ్, శ్రీనివాస్ యాదవ్, భేరి అనుష ప్రశాంత్ యాదవ్, కావలి సురేష్ యాదవ్, కావలి



తిరుమలయ్య యాదవ్, గోవు చంద్రశేఖర్ యాదవ్, జగన్ జంగయ్య యాదవ్, నర్సింలు యాదవ్, గొర్ల రఘు యాదవ్, వెంకటేష్ యాదవ్, విజయ్ యాదవ్, మహేష్ యాదవ్, చింటూ గౌడ్, అరుణ్ యాదవ్, కుటుంబ సభ్యులు స్నేహితులు శ్రేయోభిలాషులు తదితరులు భేరి నిహల్ యాదవ్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

# పోలీసుల విధినిర్వహణలో చట్టాలపై అవగాహన భాధ్యతయుతమైన విధులు చాల కీలకం

## –పోలీసు విధులు, విధివిధానాలపై ట్రైనీ కానిస్టేబుళ్ల ఇంట్రాక్షన్ మీట్ లో పోలీస్ కమిషనర్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

చట్టాలను అమలు చేయడం, శాంతి సామరస్యాన్ని కాపాడటం నేర కార్యకలాపాలు కట్టడి చేయడం వంటి కీలకమైన భాధ్యతలు నిర్వహించాల్సిన ట్రైనీ కానిస్టేబుళ్లు చట్టాలు నిభందనలపై పూర్తి అవగాహన పెంపొందించుకొని భాధ్యతయుతమైన విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.తొమ్మిది నెలల పోలీస్ శిక్షణలో భాగంగా సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో రెండు నెలల శిక్షణ పూర్తి చేసుకొని విజయవంతంగా ముందుకు వెళ్తున్న సివిల్ స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల (ఎస్‌సీటీపీసీ) శిక్షణ కార్యక్రమంలో భాగంగా మౌలిక సదుపాయాలు బందోబస్తులో విధివిధానాలు శిక్షణ అంశాలపై పోలీస్ కళ్యాణ మండపంలో నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ట్రైనీ కానిస్టేబుళ్ల య్యెక్క విధులు విధివిధానాలపై అవగాహన వుండాలని అన్నారు. ప్రధానంగా ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టంచేశారు. విధుల పట్ల అంకితభావం నిబద్ధతతో అప్పగించిన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు. పోలీస్ శాఖలో చేరి శిక్షణ పొందుతున్న ట్రైనీ కానిస్టేబుళ్లు లోకసభ ఎన్నికలలో బాధ్యతలు నిర్వహించవలసి ఉంటుందన్నారు. శిక్షణలో నేర్చుకున్న విధంగా మన లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి ప్రజల భాగస్వామ్యం సమాజంతో చక్కని సంబంధాలు మానవ హక్కుల పట్ల గౌరవం సాటి ఉద్యోగులతో సమన్వయం సహాయ సహకారాలు ఎంతో అవసరమని గుర్తించాలని అన్నారు. ఎన్నికల్లో డబ్బు మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటోందని అందలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్ ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్ చెక్ పోస్టులు మొబైల్ పార్టీలు ఎన్నికల ముందు



ఏర్పాటు చేసిన ఇంట్రాక్షన్ మీట్ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించడం అనేది ప్రజల నుంచి అందే సహకారంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ఇప్పటికే మూడు నెలల శిక్షణలో ఇండోర్ ఆవుట్ డోర్ శిక్షణ మంచి తర్ఫీదు పొందుతున్నారని అన్నారు.అదేవిధంగా లోకసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన పోలింగ్ రోజు ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా ఎన్నికల సభలు, సమావేశాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలతో అప్రమత్తంగా వుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ గణేష్ ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు ఏఆర్ ఏసీపీ నర్సయ్య ఆరైలు పాల్గొన్నారు.

# కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీనే గెలిపిద్దాం



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాం నగర్ కాలనీ లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థానిక పంచముఖ అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇం టింటి ప్రచార పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాం నగర్ కాలనీ లో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది అని, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పూర్తి స్థాయి మద్దతు కాసాని జ్ఞానేశ్వర్ కి వుండాలని అని, వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ముక్త కంఠంతో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు ,శ్రేయభిలాషులు ,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నామినేషన్ ఘట్టం ముగిసింది.ఇక యుద్ధమే

## చేవెళ్ళ గడ్డపై చేతి పార్టీ ప్రభంజనమే!

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి దాఖలు చేసిన నామినేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ,తెలంగాణ టిఎంఆర్ఈఐఎస్ అధ్యక్షులు ఫయీమ్ తో కలిసి పాల్గొన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ లు పాల్గొన్నారు.చేవెళ్ళ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కి ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని కాబట్టి ఆ స్పందనను పోలింగ్ బూత్ దాకా తీసుకువచ్చే పనిలో బూత్ కమిటీ సభ్యులు అహర్నిశలు శ్రమించి కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలియ జేశారు.



# పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల వసతులు ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని రకాల వసతులు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రం లోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ను సందర్శించి 5 పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన వసతులను జనగామ రిటర్నింగ్ అధికా రి, ఆర్డీవో దేవరాయి కొమరయ్య తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నీడ కొరకు టెంట్, మంచినీరు, వైద్య సదుపాయాలు తదితర వసతులు ఏర్పాటు చేయాల న్నారు. అనంతరం ఓటరు సమాచార స్లిప్ ల పంపిణీ విధానాన్ని అడిగి తెలుసుకుంటూ, ఇంటింటికి బి.ఎల్.ఓ.లతో ఓటరు స్లిప్ లు పంపిణీ చేయించాల న్నారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కొమరయ్య, జనగామ తహసీల్దార్ వెంకన్న, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన వరంగల్ మేయర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీలో కొనసాగి రాజ్యసభ సభ్యురాలుగా టీటీడీ సభ్యురాలిగా పదవుల్లో కొనసాగి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టిఆర్ఎస్ పార్టీలో చేరినారు. పార్టీ మహిళా విభాగంలో ప్రాధాన్యత ఇస్తూ రెండు దఫాలుగా వారి ఇంట్లో కార్పొరేటర్ టికెట్ ఇచ్చి మేయర్ ను చేసిన టిఆర్ఎస్ పార్టీ కి గుడ్ బై చెప్పి తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో స్థానిక శాసనసభ్యులు మంత్రివర్యులు స్థానిక కాంగ్రెస్ నేతలు మేయర్ చేరికకు అడ్డు పడినట్లు వార్తలు వచ్చినప్పడికి ఇక్కడ ఇన్చార్జి మంత్రిగా ఉన్నటువంటి శ్రీనివాస్ రెడ్డి మరికొంతమంది కాంగ్రెస్ నాయకుల కోదండ రెడ్డి జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇప్పుడు నగరపాలక వరంగల్ మేయర్ పై అవిశ్వాస తీర్మానం ఉంటుందా లేదా సమన్వయం తో ముందుకు సాగుతారా పార్లమెంటు ఎన్నికల అనంతరం తేలనుంది.

# స్నేహితుడి కుమార్తె పెళ్లి కి కానుక

### 33 వేల రూపాయలు సమర్పించిన తోటి క్లాస్ మెట్లు

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం లో స్నేహితుడి కుమార్తె వివాహ ప్రధాన కార్యక్రమంలో స్నేహితులందరూ కలుసుకున్నారు. గురువారం జరిగిన ఈ వివాహ ప్రధాన కార్యక్రమంలో 1992 టెన్త్ క్లాస్, బ్యాచ్ మేట్‌లు, ఓల్డ్ స్టూడెంట్స్ కడప భాస్కర్, సువార్త దంపతుల కూతురు ప్రియాంక ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న టెన్త్ క్లాస్ బ్యాచ్ మెంట్సు చిరు సహాయం 33000 రూపాయలు వాళ్లకి నగదుగా ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో గుండు రామాంజి గౌడ్, శ్రీరామయ్య, సతీష్, అంతయ్య, ముస్తఫా, మేకల సత్యనారాయణ, సునీత, వెంకటలక్ష్మి, పద్మ, సైదమ్మ, మంగమ్మ, నరసయ్య, వీరబాబు, నారాయణ, రామారావు, శ్రీను, నరసింహచారి, కోటయ్య, సైదా, నారాయణ పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట లో ఏర్పాటు చేసిన సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మండల పార్టీ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆదేశాల మేరకు తాజా మాజీ సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ కొండా బుచ్చిబాబు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిదానపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు .పార్టీలో చేరిన వారు...టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కల మొగలయ్య , మాజీ మల్లన్న గుట్ట చైర్మన్ లు దయ్యాల బిక్షమయ్య ,కొండ శ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉపసర్పంచ్ నారపాక లక్ష్మణ్, మాజీ వార్డు మెంబర్లు నారపాక యాదయ్య ,కడారి మల్లేశం, బిఆర్ఎస్ నాయకులు కడారి బిక్షమయ్య,( పెద్ద గొల్ల) చల్ల అశోక్,దయ్యాల మల్లేశం ,దయ్యాల లింగస్వామి ,కొండ మల్లయ్య, కొండ లింగయ్య, రాపోలు రమేష్ నారపాక మల్లయ్య, నారపాక సురేష్, వర్కల స్వామి, బోసీకే ఆంజనేయులు, కొండ మల్లయ్య, ఆగు మల్లేశం, చల్ల శ్రీను, తదితరులు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చల్ల భిక్షం యాదవ్ , నాయకులు పబ్బతి ఆంజనేయులు,నారపాక అశోక్, కడారి వెంకటయ్య, వర్కల రవిందర్, చల్ల సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# దోమలను నిర్మూలిద్దాం.. మలేరియా వ్యాధిని కట్టడి చేద్దాం

### వైద్యాధికారి అశ్విన్ కుమార్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

దోమలు పుట్టకుండా కుట్టకుండా నిర్మూలిద్దాం.. మలేరియా వ్యాధి సోకకుండా కట్టడి చేద్దామంటూ వైద్య ఆరోగ్య సిబ్బంది మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏప్రిల్ 25 ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి అశ్విన్ కుమార్ వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ చేపట్టారు.దోమ తెరలు వాడండి – దోమలను నివారించండి, వేపాకు పొగ – దోమలకు సెగ, నిల్వ ఉన్న నీళ్లు, దోమల ఉత్పత్తికి పుట్టినిల్లు, ఫ్రైడే ఫ్రైడే పాటించండి దోమలను నివారించండి అంటూ పలు నినాదాలు చేస్తూ దొరవారి సత్రంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. మలేరియా జ్వరాలను కట్టడి చేయాలంటే మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు, నీటి నిల్వలు తెలియజేశారు. లేకుండా చూసుకోవాలని మన దేశాన్ని కూడా దోమల రహిత దేశంగా ప్రకటించుకోవాలంటే అందరం




సమిష్టి కృషితో పనిచేస్తూ పారిశుద్ధ్యాన్ని చక్కబెట్టి, దోమల ఉత్పత్తికి ఆవాసాలైన నీటి నిల్వలు లేకుండా చేయాలని వైద్యాధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రకళ, హెచ్ ఈఓ గోపాల్, పి హెచ్ యన్ అండాలు, హెచ్ యస్ విజయ కుమారి, ఎన్ యమ్ లు అరుంధతి , ఆదిలక్ష్మి, మంజుల, గౌసియా, రజిత , శ్యామ ల, కవిత, ప్రశాంతి, సంధ్య, విజయ, పద్మా, యమ్ యల్ హెచ్ పి లు అనితా, శాలిని, రాణి, జ్యోతి, మరియు ఆశలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తాం

### జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో

### ర్యాంకులు సాధించేందుకు కృషి

### జూనియర్ కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ: తమ విద్యా సంస్థ ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్‌ను స్థాపించిన మొదటి సంవత్సరంలోనే అత్యు త్తమ ఫలితాలు సాధించినట్లు కోదాడ కు చెందిన ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి లు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో కాలేజ్ విద్యార్దులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన సందర్భంగా గురువా రం కాలేజ్ లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జరిగిన సన్మాన కార్యక్రమంలో, అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడారు. కోదాడ ప్రాంతంలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఇంటర్ విద్యను అందించే లక్ష్యం తో తమ కాలేజ్ ను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఇందుకోసం కార్పొరేట్ కాలేజ్ లలో అనుభవం కలిగిన లెక్చరర్ల తో విద్యాబోధన చేయిస్తున్నట్లు తెలిపారు. విద్యాపరంగా కోదాడ లో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి, కోదాడ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేలా తాము కాలేజ్ ను స్తాపించామని, కాలేజ్ నిర్వహణలో పూర్తిగా నైతిక విలువలు పాటిస్తున్నట్లు తెలిపారు. తమ పై నమ్మకముంచి తమ కాలేజ్ లో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు పట్టుదల తో చదివి ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించడం హర్షణీయమన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. వచ్చే సంవత్సరం ఐఐటీ మెయిన్స్, నీట్ పరీక్షలలో జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాలేజ్ ప్రిన్సిపల్ వేణు గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జీ వీ,పలువురు లెక్చరర్ల, సిబ్బంది పాల్గొన్నారు.

